
మంచిమాట



మనిషి ఎప్పుడు ఖాళీగా ఉండకూడదు.. ఉంటే పనికిరాని ఆలోచనలు వచ్చి అజ్ఞానిగా మారిపోతారు.

స్వామి వివేకానంద

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 234 | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## నూతన పీఎంఓను ప్రారంభించిన మోడీ

### - కొత్త కార్యాలయంలోకి ప్రధానమంత్రి



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

నూతన ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)తో పాటు నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటేరియట్, క్యాబినెట్ సెక్రెటేరియట్‌లు కలిగి ఉన్న సేవా తీర్థ కాంప్లెక్స్‌ను శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ప్రస్తుతం రైసినా హిల్‌లోని సౌత్‌బ్లాక్‌లో ఉన్న పీఎంఓను ఈ కాంప్లెక్స్‌కు తరలించనున్నారు.

- మిగతా 2లో..

## ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

- మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండో దశ
- చివరి రోజూ ప్రతిపక్షాల ఆందోళనలు
- అమెరికాతో ట్రేడ్ డీల్, ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై నిరసనలు
- పలు అంశాలపై కేంద్రాన్ని నిలదీసిన సభ్యులు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

మోడీ ప్రభుత్వం జాతీయ ప్రయోజనాలను, భద్రతను తాకట్టు పెట్టిందని ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేసిన తొలి దశ బడ్జెట్ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం, కేంద్ర బడ్జెట్‌పై చర్చ ఉభయ సభల్లో జరిగింది. ఈ రెండు అంశాలపై చర్చల సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రతి పక్షాలు నిలదీశాయి. లోక్‌సభలో ఇండస్ట్రియల్ రిలేషన్ కోడ్ బిల్లు



ఆమోదం పొందింది.

**మార్చి 9 నుంచి రెండో దశ**

మార్చి 9న ప్రారంభ కానున్న రెండో దశ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 2 వరకు

- మిగతా 2లో..

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం..

- అనేకచోట్ల హంగ్.. క్యాంపు రాజకీయాలకు తెర!
- తెలంగాణ పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా
- మొత్తం 116 మున్సిపాలిటీల్లో 62 చోట్ల హస్తం పార్టీకి స్పష్టమైన మెజారిటీ
- పలుచోట్ల హంగ్ ఫలితాలు రావడంతో క్యాంపు రాజకీయాలకు తెరలేపిన పార్టీలు
- కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ హవా.. కీలక స్థానాల్లో పట్టు నిలుపుకున్న బీజేపీ
- చైర్మన్లు, మేయర్ల ఎన్నిక కోసం సోమవారం ప్రత్యేక సమావేశాలు



హైదరాబాద్ - సూర్య వాస్తవం

తెలంగాణలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. శుక్రవారం జరిగిన ఓట్ల లెక్కింపులో స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తూ, రాష్ట్రంలోని పట్టణ ఓటర్లు తమకే పట్టం కట్టారని నిరూపించుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీలకు గాను, కాంగ్రెస్ పార్టీ ఏకంగా 62 చోట్ల విజయం సాధించి జెండా ఎగరేసింది. మరోవైపు, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్

- మిగతా 2లో..

# మా రెండేళ్ల పాలనకు ఈ ఫలితాలే నిదర్శనం

- సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం
- ఇది తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని సీఎం రేవంత్ వ్యాఖ్య
- పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమానికి దక్కిన తీర్పుగా అభివర్ణన
- ప్రతి కార్యకర్తకు ఈ విజయాన్ని అంకితం ఇస్తున్నట్లు ప్రకటన
- ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ



హైదరాబాద్ - సూర్య వాస్తవం

తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తమ రెండేళ్ల పాలనకు ప్రజలు ఇచ్చిన బలమైన తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రజా ప్రభుత్వ పాలనకు, పేద, మధ్య తరగతి

- మిగతా 2లో..

## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం

- రూ.10 కోట్లతో నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని ప్రారంభించిన పవన్
- పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవని వ్యాఖ్య
- గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అనేక తప్పులు జరిగాయని విమర్శ
- ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడి
- రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటన

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# 2.4 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

- శాసనసభలో సీఎం చంద్రబాబు
- విధ్వంసం నుండి రాష్ట్రం కోలుకుంటోంది
- జనాభా నిర్వహణపై ఈ అసెంబ్లీలోనే పాలసీ
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ముగిసిన చర్చ

అమరావతి- సూర్య వాస్తవం

విజన్ 2047లో భాగంగా 2.4 ట్రిలియన్ ఎకానమీని సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ముగింపు సందర్భంగా శుక్రవారం శాసనసభలో ఆయన మాట్లాడుతూ వివిధ అంశాలను ప్రస్తావించారు. వైసిపి పాలనలో జరిగిన విధ్వంసం నుండి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని చెప్పారు. గత ఐదేళ్లలో తన లాంటి ఎందరో కన్నీళ్లు పెట్టుకున్నారని అన్నారు. సంక్షేమం అభివృద్ధి సమతూకంతో పాలన అందిస్తున్నామని తెలిపారు. ఎన్‌టిఆర్ భరోసా, తల్లికి వందనం, స్త్రీశక్తి, దీపం, అన్నదాత సుఖీభవ, అన్నా క్యాంటీన్లతోపాటు అందరినీ ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు చేపట్టామని అన్నారు. పిపిపి వల్ల సంపద సృష్టి జరుగుతుందని, రోడ్లు, పోర్టులు ఈ విధానంలోనే నిర్మిస్తున్నారని చెప్పారు. భవిష్యత్ అవసరాల కోసం అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్వహిస్తున్నామని, ఇప్పటికే విశాఖలో గూగుల్, కాగ్నిజెంట్, టిసిఎస్ వస్తున్నాయని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఉత్పత్తిలో ఎపి మహారాష్ట్ర మోడల్ అవుతాయని పేర్కొన్నారు. కీలకమైన జనాభా నిర్వహణపై ఈ అసెంబ్లీలోనే పాలసీ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఎపిలో రైతు ఆత్మహత్యలను నివారించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రతి ఘటననూ ఆడిట్ చేయిస్తామని చెప్పారు.



వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర జలవనరుల ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం వంశధారను లింక్ చేసి ఈ ఏడాది అనకాపల్లి వరకూ నీరిస్తామని తెలిపారు. గత పాలకులు రాజకీయకక్షతో పోలవరాన్ని గోదారిలో ముంచేశారని పేర్కొన్నారు. 2027 జూన్ నాటికి పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని పేర్కొన్నారు. లక్షకోట్లతో రాయలసీమను ఉద్యానహబ్‌గా తయారు చేస్తామని, దీనిలో రూ.30 వేల కోట్లు ప్రభుత్వ నిధులు,

- మిగతా 2లో..



## ఉపాధి'ని నిర్వీర్యం చేయడమే బీజేపీ లక్ష్యం

### - ఏపీ పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

శింగరాయకొండ - సూర్య వాస్తవం

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎపి పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. యుపిఎ-1 హయాంలో ఈ చట్టం చేశారన్న కక్షతోనే బిజెపి ఇటువంటి చర్యలకు పాల్పడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర శుక్రవారం ప్రకాశం జిల్లా శింగరాయకొండ మండలం పాకల గ్రామంలో కొనసాగింది. తొలుత అంబేద్కర్ విగ్రహం, గాంధీ చిత్రపటానికి షర్మిల పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. సభకు హాజరైన మహిళలు మాట్లాడుతూ.. వారానికి నాలుగు

- మిగతా 2లో..

## నూతన పీఎంఓను ప్రారంభించిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అలాగే, ఢిల్లీలో వివిధ ప్రదేశాల్లో ఉన్న క్యాబినెట్ సెక్రెటేరియట్, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటేరియట్‌ను కూడా ఈ కాంప్లెక్స్‌కు తీసుకొస్తారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖా మంత్రి మనోహర్ లాల్, పీఎంఓలో సహాయ మంత్రి జితేంద్ర సింగ్ పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవంలో సేవాతీర్థ్ కాంప్లెక్స్‌లో శిలాఫలకాన్ని మోడీ ఆవిష్కరించారు. దీనిపై దేవనాగరి లిపిలో 'పౌరుడు దేవునితో సమానం' అని నినాదం రాసి ఉంది. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పట్నుంచి పార్లమెంట్‌తో సహా వివిధ ప్రభుత్వ కార్యాలయాల భవనాలను మార్చడానికి ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పార్లమెంట్‌ను కొత్త భవనంలోకి మార్చిన సంగతి తెలిసిందే. సెంట్రల్ సెక్రెటేరియట్ భవనాల పేరును కర్తవ్య భవన్, రాజ్‌పథ్ పేరును కర్తవ్య పథ్‌గా మార్చింది. ప్రధానమంత్రి అధికారిక నివాసం ఉన్న రేస్ కోర్స్ రోడ్డును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చింది. అలాగే, రాష్ట్రాల్లోని రాజ్‌భవన్‌లు, రాజ్ నివాస్‌లను లోక్ భవన్, లోక్ నివాస్‌లుగా మార్చింది.

## ఉపాధి'ని నిర్వీర్యం చేయడమే బీజేపీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రోజులకు డబ్బులు ఇస్తున్నారని, గతంలో ఆటో ఛార్జీలు, మంచినీళ్లు మజ్జిగ ఇచ్చేవారని, ఇప్పుడు కనీసం టెంట్ కూడా వేయకుండా శ్రమ దోపిడీ చేస్తున్నారని వివరించారు. షర్మిల మాట్లాడుతూ.. వైఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు అండగా నిలిచారని, గ్రామాలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ పనిచేసిందన్నారు. ఉపాధి హామీని కాంట్రాక్టర్లకు కట్టబెట్టేందుకు ప్రస్తుతం బిజెపి పని చేస్తోందని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కొనసాగించాల్సిన జగన్‌మోహన్‌రెడ్డి వాటిని తుంగలో తొక్కి నరేంద్ర మోడీకి అండదండలు అందిస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే వైసిపి, టిడిపి ఎంపిలకు పార్లమెంట్‌లో మాట్లాడే దమ్ము లేదని విమర్శించారు. అప్పుల కోసం ఢిల్లీ చుట్టూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుగుతున్నారని, విబి జి ఆర్ఎఎం జి పథకానికి 40 శాతం ఎలా డబ్బులు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్రీపతి సతీష్, జిల్లా అధ్యక్షులు షేక్‌సైదా తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం

- రూ.10 కోట్లతో నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని ప్రారంభించిన పవన్
- పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవని వ్యాఖ్య
- గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అనేక తప్పులు జరిగాయని విమర్శ
- ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడి
- రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటన

అమరావతి- సూర్య వాస్తవం



పాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "మన ఆలయాలు నాగరికతకు, సంస్కృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం," అని అన్నారు. అరుణాచలంలో మాదిరిగా శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకు ఉందని, త్వరలోనే క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి సహా అనేక క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అరుణాచలం తరహాలో ప్రతి పౌర్ణమికీ శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన పాలక మండలికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతాయి. శుక్రవారంనాడు ప్రతిపక్షాలు పార్లమెంటు లోపల, వెలుపల ఆందోళన చేపట్టాయి. ఇండియా-అమెరికా వాణిజ్య ఒప్పందంలోని రహస్యాలను తొలగించడం, ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవాణే పుస్తకంలోని వివాదాస్పద భాగాలను చర్చించడం, తీవ్ర సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైళ్లలో ప్రధానమంత్రి, కేంద్ర మంత్రుల పేర్ల ప్రస్తావనకు రావడం వంటి అంశాలను ప్రతిపక్షాలు లేవనెత్తాయి.

**నా ప్రసంగంలో ఎక్కువ భాగం రికార్డు నుంచి తొలగించడం సరికాదు : ఖర్గే**

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా తన ప్రసంగంలో ఎక్కువ భాగాన్ని రికార్డు నుంచి తొలగించాలనే చర్యను రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే వ్యతిరేకించారు. రాజ్యసభ ఛైర్మెన్ సి.పి రాధాకృష్ణన్ ఈ చర్యను ఉపసంహరించుకోవాలన్న ఖర్గే డిమాండ్‌ను తిరస్కరించారు.

**ప్రతిపక్షాల తీవ్ర ఆందోళనలు**

శుక్రవారం లోక్‌సభ సమావేశమైనప్పుడు, ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆందోళనలు చేపట్టారు. సభ్యులు హోరెత్తిన నినాదాలతో వెల్‌లోకి దూసుకెళ్లారు. స్పీకర్ ఓంబిర్లాకు బదులుగా సభను నిర్వహించిన సంధ్యారే, ప్రతిపక్షాలను శాంతించాలని పదేపదే కోరారు. కానీ ఫలితం లేకపోయింది. దీని తరువాత, సభ కార్యకలాపాలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైనప్పుడు, కేంద్రమంత్రులు తమ విభాగాలకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్టు సంధ్యారే ప్రకటించారు. జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయం తర్వాత, రాజ్యసభ కూడా మార్చి 9 వరకు వాయిదా పడింది.

**'రాహుల్ సభ్యత్వ రద్దు తీర్మానంపై ఆ తరువాతే నిర్ణయం'**

రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ సభ్యుడు దాఖలు చేసిన నోటీసుపై స్పీకర్‌ను సంప్రదించిన తరువాత తదుపరి చర్యలు తీసుకుంటామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. మొదట్లో హక్కుల ఉల్లంఘన కింద రాహుల్‌పై నోటీసు జారీ చేయాలని అనుకున్నారు. ఈ సందర్భంగానే బీజేపీ సభ్యుడు నిషికాంత్ దూబే రాహుల్‌పై ఒక ముఖ్యమైన తీర్మాన నోటీసు ఇచ్చారు. స్పీకర్‌తో సంప్రదించి ఈ విషయాన్ని హౌస్ ప్రివిలేజెస్ కమిటీకి లేదా ఎథిక్స్ కమిటీకి సూచించాలా లేదా నేరుగా లోక్‌సభకు తీసుకురావాలా వద్దా అని నిర్ణయం తీసుకుంటానని కిరణ్ రిజిజు మీడియాకు తెలిపారు.

**'కేంద్రమంత్రి హర్దీప్ సింగ్‌ను తొలగించాలి'**

బడ్జెట్ సమావేశాల మొదటి, రెండో దశల మధ్య మూడు వారాల విరామం ఉంది.

ఈ విరామ సమయంలో, పార్లమెంటరీ కమిటీలు వివిధ విభాగాలకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులను పరిశీలిస్తాయి. ఇండియా-అమెరికా 'ట్రాప్ డీల్'ను రద్దు చేయాలని, ప్రసిద్ధ బాలల వేధింపుల నేరస్థుడు ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నాయని బహిరంగంగా అంగీకరించిన కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు పార్లమెంటు వెలుపల నిరసన తెలిపాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం..

(మొదటి పేజీ తరువాయి)

కేవలం 12 మున్సిపాలిటీలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. మరో నాలుగు మున్సిపాలిటీల ఫలితాలు వెలువడాల్సి ఉంది. ఈ ఎన్నికల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం హంగ్ ఫలితాలు. సుమారు 37 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో, చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. దీంతో ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల సభ్యులను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు క్యాంపు రాజకీయాలకు తెరలేపాయి. ఇది రాబోయే రోజుల్లో రాజకీయ వేడిని మరింత పెంచనుంది. మున్సిపాలిటీలతో పాటు ఏడు కార్పొరేషన్లలోనూ కాంగ్రెస్ పార్టీ తన హవాను కొనసాగించింది.

మంచిర్యాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లలో స్పష్టమైన మెజారిటీ సాధించగా, మహబూబ్‌నగర్‌లో ఆధిక్యంలో కొనసాగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్‌లో కాంగ్రెస్, సీపీఐ చెరో 22 స్థానాలు గెలుచుకుని సమ ఉజ్జీలుగా నిలిచాయి. మరోవైపు, బీజేపీ తమకు బలమైన పట్టున్న నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఈ రెండు ప్రాంతాలు బీజేపీ సిట్టింగ్ లోక్‌సభ స్థానాలు కావడం గమనార్హం. వార్డుల వారీగా చూస్తే, మొత్తం 2,582 మున్సిపల్ వార్డులకు గాను, శుక్రవారం సాయంత్రం 4:30 గంటల వరకు 2,543 స్థానాల ఫలితాలు వెలువడ్డాయి. వీటిలో కాంగ్రెస్ 1,325 వార్డులు గెలుచుకోగా, బీఆర్ఎస్ 707, బీజేపీ 260 వార్డుల్లో విజయం సాధించాయి. ఎంఐఎం, ఇండిపెండెంట్లు కలిపి 251 స్థానాలను దక్కించుకున్నారు. కార్పొరేషన్ల పరిధిలోని 414 డివిజన్లకు గాను వెలువడిన 291 ఫలితాల్లో, కాంగ్రెస్ 154, బీఆర్ఎస్ 49, బీజేపీ 34, ఇతరులు 54 స్థానాలు కైవసం చేసుకున్నారు.

బుధవారం జరిగిన పోలింగ్‌లో 73 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88 శాతం, కార్పొరేషన్లలో 66.05 శాతం పోలింగ్ జరిగింది. కాగా, మున్సిపల్ చైర్మన్లు, మేయర్ల ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్‌ను శనివారం జారీ చేయనున్నారు. కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఫిబ్రవరి 16న (సోమవారం) ప్రమాణ స్వీకారం చేసి, అదే రోజు చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మేయర్లు, డిప్యూటీ మేయర్లను ఎన్నుకోనున్నారు.

## 2.4 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రూ.70 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడులు ఉంటాయని చెప్పారు. ఆక్వాకల్చర్ ఒడిదుడుకుల్లో ఉందని అన్నారు..

**భూమి ఇవ్వకుండా పరిశ్రమలు ఎలా వస్తాయి**

భూమి, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా పరిశ్రమలు రావని, కొన్ని ప్రముఖ పరిశ్రమలకు భూములు ఇస్తుంటే కొంతమంది వివాదం చేస్తున్నారని అన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 26.5 శాతం ఎపికే వచ్చాయని, అనకాపల్లిలో అర్సెల్లార్ మిట్టల్ స్టీలు ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నారని అన్నారు. భాగస్వామ్య సదస్సులో రూ.13.50 లక్షల కోట్లకు సంబంధించి 610 ఎంఓయులు చేసుకున్నామని అన్నారు. రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

**జలాలపై తెలంగాణా అభ్యంతరాలు సరికాదు**

మిగులు జలాల వినియోగంపై తెలంగాణా అభ్యంతరం చెప్పడం సరికాదని పేర్కొన్నారు. తెలుగుజాతిగా రెండు రాష్ట్రాలు నీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అవసరమైన సంప్రదింపుల ద్వారా ఓ నిర్ణయానికి రావచ్చని అన్నారు. ఒకటి రెండు అంశాలు పరిష్కారం అయితే కూర్చుని చర్చించుకోవచ్చని తెలంగాణా ముఖ్యమంత్రి కూడా ప్రతిపాదించారని పేర్కొన్నారు. నల్లమలసాగర్ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరికాదని తెలిపారు.

**తాడేపల్లి ప్యాలెస్ కోసం భూమి లాక్కున్నారు**

గతంలో అడిగిన భూములు ఇవ్వకపోతే 22ఏలో పెట్టేశారని పేర్కొన్నారు. తాడేపల్లి ప్యాలెస్ హెలిప్యాడ్ కోసం భూమి ఇవ్వలేదని బలవంతంగా లాక్కున్నారని అన్నారు. రెవెన్యూ రికార్డులను ధ్వంసం చేశారని, కొన్ని కార్యాలయాల్లో ఫైళ్లు తగులబెట్టారని పేర్కొన్నారు. కొంతమంది రాజకీయ ముసుగులో రౌడీ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అటువంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని హెరిటేజ్‌కు ముడిపెడుతున్నారని తెలిపారు. ప్రత్యర్థులను ఆర్థికంగా దెబ్బతీయడం ఫ్యాక్షనిస్టులకు అలవాటని అన్నారు.

## మహాశివరాత్రికి ముస్తాబవుతున్న వేయి స్తంభాలగిరి

డక్కిలి- సూర్య వాస్తవం :

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవుడు వెల్లంపల్లి వేయి స్తంభాల ఈశ్వరయ్య స్వామి ఆలయ అలంకరణ, భక్తుల సౌకర్యాలు, ప్రత్యేక క్యూ లైన్లు, వాహన పార్కింగ్ ప్రాంతాలు తదితరఏర్పాట్లు అన్ని పూర్తికావచ్చాయి.డక్కిలి తాహిశీల్దార్ శ్రీనివాసులు, ఆలయకార్యనిర్వహణ అధికారి శ్రీనివాసురావు లు మాట్లాడుతూ మహాశివరాత్రికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, గత సంవత్సరం సుమారు 6000 మంది భక్తులు వచ్చారని ఇప్పుడు కూడా ఇంకా అధిక సంఖ్యలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే అవకాశం ఉన్నందువలన ఆలయ ప్రత్యేక అలంకరణతో పాటు, భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు మాట్లాడారు.

అన్నదానం, విశ్రాంతిపందెరలు ఏర్పాట్లతో పాటు వైద్యం, అగ్నిమాపక శకటం, పోలీస్ పహార ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు మాట్లాడారు. ఆలయ దర్శనానికి ప్రముఖులు వచ్చే అవకాశం ఉన్నందువలన ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పాట్లు చేస్తున్నారు. శివపార్వతులను దర్శించుకోవడానికి భక్తుల సౌకర్యార్థం 50 మరియు 20 రూపాయల టికెట్లు, ఉచిత దర్శనాల క్యూలైన్ ఏర్పాట్లు చేస్తున్నారు. మహా శివరాత్రికి ఆదివారం ఉదయం ఐదు గంటల నుండి రుద్రాభిషేకం, పూజ, నైవేద్యం,హారతి, రాత్రి 7 గంటలకు శివపార్వతుల కళ్యాణం, చెక్కభజన, కోలాటం, పరమేశ్వరులను గ్రామోత్సవం చివరగా నైవేద్యం హారతి కార్య క్రమాలు ఉంటాయన్నారు.

భక్తులకు మధ్యాహ్నం, రాత్రి భోజన సౌకర్యాలు దాతలు ఏర్పాటు చేస్తున్నట్లు భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలగాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం, రామచంద్రయ్య నాయుడు, గ్రామ పెద్దలు మాట్లాడారు.



# సంపాదకీయం

## ఇండియాలో రైట్ టు రీ కాల్ సాధ్యమేనా






ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పార్లమెంటులో రైట్ టు రీకాల్ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టారు. ఇది భారత రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ఎన్నికైన ప్రతినిధి తన విధుల్లో విఫలమైతే లేదా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తే, పదవీకాలం ముగియక ముందే వారిని వెనక్కి పిలిచే అధికారం ఉండాలని ఈ బిల్లు పెట్టారు. ఈ అధికారం ప్రజాస్వామ్యానికి నిజంగా మేలు చేస్తుందా? లేదా అస్థిరతకు దారితీస్తుందా? భారత ప్రజాస్వామ్యంలో ఓటరుకు ఐదేళ్లకోసారి మాత్రమే తన తీర్పును తెలిపే అవకాశం ఉంటుంది. పార్లమెంటులో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా 'రైట్ టు రీకాల్' అంశాన్ని లేవనెత్తారు. పనితీరు బాలేని ప్రజాప్రతినిధులను ఐదేళ్ల పాటు భరించాల్సిన అవసరం లేదని, వారిని మధ్యలోనే తొలగించే అధికారం ఓటర్లకు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా, స్విట్జర్లాండ్ సహా ప్రపంచంలోని 24 దేశాల్లో రైట్ టు రీకాల్ అమలులో ఉందని గుర్తుచేశారు. భారతదేశంలో కూడా ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ఈ విధానం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గ్యాప్‌లో ఎన్నికైన ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో లేకపోయినా, అవినీతికి పాల్పడినా ఓటరు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటారు. రాఘవ్ చద్దా వాదన ప్రకారం, రైట్ టు రీకాల్ అమలులోకి వస్తే ప్రజాప్రతినిధుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. ప్రజల పట్ల నిర్లక్ష్యంగా ఉండేవారికి ఇది ఒక హెచ్చరికగా మారుతుంది. ఇది ఓటరును కేవలం ఐదేళ్లకోసారి ఓటు వేసే యంత్రంగా కాకుండా, నిరంతరం పర్యవేక్షించే శక్తిగా మారుస్తుంది. సిద్ధాంతపరంగా ఇది అద్భుతంగా అనిపించినప్పటికీ, క్షేత్రస్థాయిలో దీని అమలు అనేక సవాళ్లతో కూడుకున్నది. భారత్ వంటి బహుళ పార్టీలు, తీవ్రమైన రాజకీయ వైషమ్యాలు ఉన్న దేశంలో ఈ చట్టం రాజకీయ కక్షసాధింపునకు ఆయుధంగా మారే ప్రమాదం ఉంది. ఓడిపోయిన అభ్యర్థులు లేదా ప్రత్యర్థి పార్టీలు నిరంతరం రీకాల్ పిటిషన్లతో పాలనను స్తంభింపజేసే అవకాశం ఉంది. ఇది దేశంలో నిరంతరం ఎన్నికల వాతావరణాన్ని సృష్టించి, అభివృద్ధి పనులను పక్కదారి పట్టించవచ్చు. అలాగే, ఒక ఎన్నిక నిర్వహణకు అయ్యే భారీ ఖర్చును దేశ ఆర్థిక వ్యవస్థ పదే పదే భరించడం కష్టసాధ్యం.అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు, స్విట్జర్లాండ్, కెనడా వంటి దేశాల్లో ఈ విధానం పాక్షికంగా అమల్లో ఉంది. జయప్రకాష్ నారాయణ్ వంటి వారు గతంలోనే దీని గురించి గళమెత్తారు. అయితే, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఈ విధానాన్ని తీసుకురావాలంటే ఓటరు చైతన్యం చాలా అవసరం. మరో వైపు 10 మార్చి 2017న ఎంపీ వరుణ్ గాంధీ, ఎన్నికైన ఎంపీల, ఎమ్మెల్యేల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే, ప్రజలు ఆ ప్రజాప్రతినిధులను పదవి నుంచి తొలగించేలా చట్టం చేసేందుకు 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలో సవరణను ప్రతిపాదిస్తూ లోక్‌సభలో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టారు.ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రకారం, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఓటు వేసిన వారిలో 75% మంది వారి పనితీరు పట్ల సంతృప్తి చెందకపోతే, ఎన్నికైన రెండేళ్లలోపు వారిని రీకాల్ చేయవచ్చు.


ఇందుకోసం ఎన్నికల తర్వాత కనీసం రెండు సంవత్సరాల వ్యవధి తర్వాత నియోజకవర్గంలోని ఏ ఓటరు అయినా స్పీకర్ ముందు పిటిషన్ దాఖలు చేయడం ద్వారా రీకాల్ ప్రక్రియను ప్రారంభించవచ్చు. ఈ రీకాల్ పిటిషన్ పై ఆ నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లలో కనీసం నాలుగో వంతు మంది సంతకం చేయాలి. స్పీకర్ పిటిషన్ యొక్క ప్రామాణికతను పరిశీలించిన తర్వాత, ఓటర్ల సంతకాలను ధృవీకరించడానికి స్పీకర్ దానిని ఈసీఐకి బదిలీ చేస్తాడు. స్పీకర్ నుండి రీకాల్ పిటిషన్ అందిన తర్వాత, ఎన్నికల కమిషన్, రీకాల్ పిటిషన్‌పై సంతకాల ప్రామాణికతను కోసం ధృవీకరణ ప్రక్రియను ప్రారంభించి, దీనిని ఒక నిర్దిష్ట వ్యవధిలోపు పూర్తి చేయాలి. అనంతరం రీకాల్ ప్రక్రియను నిర్వహిస్తుంది. దీనికోసం ఎంపీ లేదా ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పది ప్రాంతాల్లో రీకాల్ పిటిషన్‌పై ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలి. రీకాల్ పిటిషన్‌కు అనుకూలంగా సదరు ప్రజాప్రతినిధి ఎన్నికల్లో పొందిన ఓట్లలో కనీసం 3/4 వంతు ఓట్లు వస్తే రీకాల్ పిటిషన్ విజయవంతమైందని భావిస్తారు అంటే సదరు ప్రజాప్రతినిధిని పదవి నుండి తొలగిస్తారు, ఆ తర్వాత ఈసీఐ ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నికను నిర్వహించాలి. కుల, మత సమీకరణాలతో ఓట్లు పడే మన దగ్గర, రీకాల్ ప్రక్రియ కూడా కుల రాజకీయాల చుట్టూ తిరిగే ప్రమాదం లేకపోలేదు.రాఘవ్ చద్దా డిమాండ్ చేస్తున్న ఈ హక్కు ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేసే అవకాశం ఉన్నప్పటికీ, దీనికి కఠినమైన నిబంధనలు ఉండాలి. ఉదాహరణకు, కనీసం మూడేళ్ల పదవీకాలం ముగిసిన తర్వాతే రీకాల్‌కు అనుమతించడం, మెజారిటీ ఓటర్లు సంతకాలు చేస్తేనే ప్రక్రియ మొదలుపెట్టడం వంటి రక్షణ కవచాలు ఉండాలి. రైట్ టు రీకాల్ అనేది ప్రజాస్వామ్య పరిణామ క్రమంలో ఒక గొప్ప అడుగు కావచ్చు, కానీ అది అరాచక రాజకీయాలకు దారి తీయకుండా చూడటం చట్టసభల బాధ్యత. ప్రస్తుతం ప్రైవేటు మెంబర్ బిల్లు వలన.. ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఇది ఒకందుకు మంచిదే.ప్రైవేట్ మెంబర్ బిల్లులు చాలా అరుదుగా చట్టాలుగా మారతాయి.

సుమారు గత 45 ఏళ్లలో, ఒక్క ప్రైవేట్ మెంబర్ బిల్లు కూడా పార్లమెంటులో ఆమోదం పొందలేదు. పార్లమెంటు ఆమోదించిన చివరి ప్రైవేట్ మెంబర్ బిల్లు సుప్రీంకోర్టు (క్రిమినల్ అప్పీలేట్ అధికార పరిధి విస్తరణ) బిల్లు, 1968. ఇది 09 ఆగస్టు 1970న చట్టంగా మారింది. 1952 నుండి ఇప్పటివరకు కేవలం 14 ప్రైవేట్ మెంబర్ బిల్లులు మాత్రమే చట్టాలుగా మారాయి. పార్లమెంటులో ఆమోదం పొందిన ప్రైవేట్ మెంబర్ బిల్లులకు సంబంధించిన మరింత సమాచారం కోసం ఇక్కడ ఒ ఇక్కడ చూడండి.చివరగా, 'రైట్ టు రీకాల్' బిల్లును మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని ఎలాంటి విశ్వసనీయ రిపోర్ట్స్ లేవు. గతంలో 'రైట్ టు రీకాల్' బిల్లును ఇద్దరు ఎంపీలు ప్రైవేట్ మెంబర్ బిల్లులుగా ప్రవేశపెట్టగా అవి పార్లమెంట్ ఆమోదం పొందలేదు.

# ఉదయం సీబీఎస్... రాత్రి లోకేష్..

### - ఎమ్మెల్యేలతో వరుస భేటీలు

**విజయవాడ – సూర్య వాస్తవం :** పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటి దాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయ్. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలే అపాయింట్‌మెంట్ కోరి తమను కలవాలనుకునే బదులు.. చంద్రబాబే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలతో భేటీ అవుతున్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మీకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది. ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడిక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట.అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకూ ఈ భేటీలు జరగనున్నాయి. రోజూ ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజకవర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా



జాగ్రత్తలు తీసుకుంటున్నారట.ప్రభుత్వ హయాంలో సీఎం అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుండిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు.మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్టేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి "ఎక్స్" వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్..కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి.. అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు.

**టార్గెట్ 2029**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూటమి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కొత్త కొత్త మార్గాలను ఎంచు కుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నారా లోకేశ్ ప్రజా దర్బార్‌ను ఉండవల్లిలోని ముఖ్య మంత్రి కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది ఈ ప్రజాదర్బార్ కు హాజరవుతూ వినతులను అందచేస్తు న్నారు. వంద శాతం ఈ సమస్యలను పరిష్కరించకపోయిన ప్పటికీ దాదాపు ఎనభై శాతం సమస్యలు పరిష్కారమ వుతున్నాయి. లోకేశ్ ప్రజాదర్బార్ కు వెళితే తమ సమస్యలను పరిష్కారం అవుతాయని భావించి అన్ని నియోజకవర్గాల నుంచి ఎక్కువ మంది ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు. ఇక తాజాగా నారా లోకేశ్ మరొక కొత్త సంప్రదాయానికి మంత్రి శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. ఒక్కోరోజు ఒక్కో పార్లమెంటు నియోజకర్గ పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలకు కుటుంబ సమేతంగా నారా లోకేశ్ డిన్నర్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఎమ్మెల్యేలతో పాటు వారి కుటుంబ సభ్యులను కలుసుకుని వారి సమస్యలను గురించి నారా లోకేశ్ తెలుసుకోనున్నారు. పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆయన చర్చించను న్నారు. ఈరోజు చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. వారి సమస్యలను వినడంతో పాటు వారితో ఫొటోలు దిగి వారితో కాసేపు గడపనున్నారు.

ఇక కార్యకర్తల సమావేశాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న టీడీపీ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ వారికి గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించారు. దీనివల్ల టీడీపీ సోషల్ మీడియా మరింత యాక్టివ్ అవుతుందనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా సోషల్ మీడియాలో ఉండే కార్యకర్తలు అధికారంలోకి వచ్చిన తర్వాత పదవులు దక్కలేదని, మరికొన్ని కారణాలతో వారు యాక్టివ్ గా లేకపోవడాన్ని గుర్తించిన నారా లోకేశ్ వారిని మరింత యాక్టివేట్ చేసేందుకు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించి నట్లు తెలిసింది. మొత్తం మీద బలగాన్ని మూడేళ్ల ముందు నుంచే ఎన్నికలకు నారా లోకేశ్ సిద్ధం చేస్తున్నారు. మరి యాక్టివ్‌గా ఉండే కార్యకర్తలకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందిస్తారన్నది చూడాలి.

# తీరు మారకపోతే... వేటే

**విజయవాడ – సూర్య వాస్తవం :** టీడీపీ ఎమ్మెల్యేకు పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ లాబీల్లో ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు.. ఇకపై పద్ధతి మార్చుకోవాలని పల్లా ఎమ్మెల్యేకు చెప్పారు. కొంతకాలంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎన్నికల్లో టికెట్ కోసం డబ్బులు వసూలు చేశారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాగే వాట్సాప్ స్టేటస్‌లతో సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేశారు. ఈ క్రమంలో టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహంగా ఉంది.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. అమరావతి ఉద్యమ నేతగా గుర్తింపు పొంది, చంద్రబాబు నాయుడు నమ్మకంతో టికెట్ ఇచ్చి గెలిపించిన కొలికపూడి.. ప్రస్తుతం అదే పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటిస్తున్నారా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కొలికపూడి శ్రీనివాసరావు గత కొంతకాలంగా తన అసంతృప్తిని నేరుగా కాకుండా వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా వ్యక్తం చేస్తున్నారు. ఆయన పెట్టిన ఓ స్టేటస్ కూటమి ప్రభుత్వంలో కలకలం రేపింది. 3 వారాల పాటు 35 గ్రామాల్లో 480 కుటుంబాలతో ఆత్మీయ సంభాషణ జరిపాను.. రోడ్లు లేని పల్లెలు, ఉద్యోగాలు రాని పిల్లలు.. పల్లె కన్నీరు పెడుతోంది అనే అర్థం వచ్చేలా ఆయన పోస్ట్ చేయడం, పరోక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, విపక్ష వైసీపీ విమర్శించే తీరులోనే ఆయన పోస్టులు ఉండటం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది.కేవలం ప్రభుత్వంపైనే కాకుండా, పార్టీలోని కీలక నేతలను కూడా ఆయన



టార్గెట్ చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తన వద్ద టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత మొత్తం చెల్లించానని సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తన ప్రమేయం లేదని, పేకాట క్లబ్‌లు నడిపేవారికి పదవులు ఇస్తున్నారంటూ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు టీడీపీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారాయి. కొలిక పూడి వైఖరి చూస్తుంటే ఆయన వైసీపీ వైపు అడుగులు వేస్తున్నారా అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎంపీ కేశినేని చిన్ని కూడా కొలికపూడిని వైసీపీ కోవర్టు గా అభివర్ణించడం ఈ అనుమానాలకు బలం చేకూర్చింది.

గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డితో ఆయన భేటీ అవ్వడం, వైసీపీ సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు రావ డంతో.. ఆయన త్వరలోనే కండువా మార్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. చంద్రబాబు నాయుడు కూడా గతంలో ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, కొలిక పూడి మాత్రం తన తీరు మార్చుకోకపోగా, మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఒకవేళ పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, అది తనకు రాజకీయంగా మైలేజ్ ఇస్తుందని, సానుభూతి పొందే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన తన నియోజకవర్గంలో సొంతంగా కార్యక్రమాలు చేసుకుంటూ, పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టేశారు. అలాగే టీడీపీ నుంచి కూడా ఆయనకు పిలుపులు రావడం లేదు. అమరావతి ఉద్యమంతో కొలికపూడి శ్రీనివాసరావు మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో టీడీపీ తిరువూరు టికెట్ ఇచ్చింది.. ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత నుంచి ఆయన వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేయడంతో అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది.

గతంలో ఒకసారి అధిష్టానం పిలిచి మాట్లాడింది.. అయినా సరే ఆయన మాత్రం వెనక్కు తగ్గలేదు. ఆయన తీరు మార్చుకోకుండా సొంత పార్టీ నేతలపై వాట్సాప్ స్టేటస్‌లు పెట్టారు. అలాగే గతేడాది కొలికపూడి మాజీ మంత్రి పెద్దిరెడ్డిని ఎయిర్‌పోర్టులో కలవడంపై కూడా దుమారం రేగింది. అయితే ఈ ఎపిసోడ్‌పై అధిష్టానం ఆరా తీసింది. అయితే ఎయిర్‌పోర్ట్‌లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎదురయ్యారని.. మర్యాదపూర్వకంగా పలకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. దీని వెనుక ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇలా ఎమ్మెల్యే శ్రీనివాసరావు వరుస వివాదాలతో అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది.. అందుకే పల్లా శ్రీనివాస్ కొలిక పూడిని హెచ్చరించినట్లు తెలుస్తోంది. మరి ఇకపైనా ఆయన పద్ధతి మార్చుకుంటారో లేదో చూడాలి.

# దాతల కోసం ఎదురుచూపు

## - ఇంటి పెద్దను కోల్పోయి తీవ్ర ఇబ్బందులు
## - ఆపన్న హస్తం కోసం ఆశగా ఎదురు చూస్తున్నాం.... : ఓ ఇల్లాలు



**రాయదుర్గం – సూర్య వాస్తవం :** రాయదుర్గం మండలం ఓ గ్రామంలో భార్య, భర్త పాప బాబుతో సంతోషంగా ఉన్న కుటుంబంలో ఒక్కసారిగా తన భర్తకి క్యాన్సర్ నిర్ధారణ కావడంతో వారికి ఉన్న ఆస్తిని సైతం అమ్మేసి ఎన్నో హాస్పిటల్ చుట్టూ తిరిగినా చివరికి తన భర్త ప్రాణాలను కాపాడుకోలేక పోయింది. ఒంటరి మహిళ కావడంతో ఇంట్లో పిల్లలు చదువుకు దూరమయ్యారు. చదివించే స్తోమత లేక అటు ఇంట్లో పూట గడవడానికి కూడా అతి కష్టంగా మారి నాన ఇబ్బందులు పడుతూ చివరికి పిల్లలు కూడా పస్తులు ఉండాల్సిన సందర్భాలు ఉన్నాయి. ఆకలికి అలమటించిన చిన్న పిల్లలు అమ్మ నాన్న ఎక్కడ అని అడిగిన తరుణంలో కన్నీళ్లతో దేవుడి దగ్గరికి పోయాడని ఆ తల్లి చెప్పడం తప్ప ఏమి చేయాలని నిస్సహాయ స్థితిలో ఉంది. సహాయం అంటే డబ్బే కాదు బియ్యం కిరాణా సరుకులు. ఏవైనా సరే ఆమె తోడ్పాటుకు మానవత్వంతో తోచిన సాయం చేద్దాం. మరిన్ని వివరాలకు:-9666465484, ఫోన్ పే నెంబర్:-96664 65484, బ్యాంక్ అకౌంట్ నెంబర్ :36533949525, ఐఎఫ్ఎస్సి, ఎస్బీఐఎన్ 0000960.

## భారత కోకిల స్వాతంత్ర్య సమర యోధురాలు
# సరోజిని నాయుడు 147వ జయంతి



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో కోశాధికారి జెన్నే కుల్లా యిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్ ఆధ్వర్యంలో భారత కోకిల సరోజిని నాయుడు 147వ జయంతిని ఘనం గా నిర్వహించారు. ముందుగా భారత కోకిల సరోజిని నాయుడు చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు, జాయింట్ సెక్రటరీ దేవదాస్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ వీరు బెంగాలీ కుటుంబంలో జన్మిం చారు.మద్రాస్,లండన్ మరియు కేంబ్రిడ్జ్ లలో విద్య అభ్యసించారు. బ్రిటన్ లో ఓటు హక్కు దారుగా పని చేసిన తర్వాత, ఆమె భారత దేశ స్వాతంత్ర్య ము కోసం కాంగ్రెస్ పా ర్టీ పోరాటం వైపు ఆకర్షితులయ్యారు. ఆమె 1925లో కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించారు. భారత దేశం స్వాతంత్ర్యం సాధించినప్పుడు,1947లో యు నై టెడ్ ప్రావినెసెస్ గవర్నర్ అయ్యారు. కవయిత్రిగా నాయుడు చేసిన సాహి త్య కృషికి గాంధీ ఆమెను భారత దేశపు నైటింగల్ అని పిలిచారు.ఎం దుకంటే ఆమె కవిత్వంలోని రంగు, ఉహ సాహిత్య నాణ్యత కారణంగా ఆమె రచనలలో పిల్లల కవితలు మరియు దేశభక్తి మరియు విషాదం వంటి తీవ్రమైన ఇతి వృత్తా లపై రాసిన ఇతర కవితలు రెండు వున్నాయి.ఈ కార్యక్రమంలో కోశాధి కారి జెన్నే కుల్లాయిబాబు, సెక్రెటరీ రామ్ మోహన్, దేవదాస్, నారాయణ రెడ్డి, గోవిందప్ప, చెన్నారెడ్డి, నారాయణ శెట్టి, ఫక్రుద్దీన్, నరసింహులు, ఓబులేసు రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ద్రిష్టి పోర్టల్ శిక్షణ తరగతులు



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం :** ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు విద్యను మరింత సులభతరం చేయడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ద్రిష్టి పోర్టల్ శిక్షణ తరగతులు శుక్రవారం నాటికి ముగిసాయి. శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలోని బాలికొన్నతో పాఠశాలలో మూడు రోజులపాటు సమగ్ర శిక్ష ఐఈడి కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్పీ పుల్లన్న ఆధ్వర్యంలో సంబంధిత విభాగపు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. సాంకేతికతను విద్యకు అనుసంధానం చేసిన ద్రిష్టి పోర్టల్ ను రాష్ట్ర బృందం పరిశీలించిందని పుల్లన్న తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రత్యేక విద్య లో పాఠశాల సహాయకులు మరియు ఐఈఆర్ పి లు మొత్తం 90 మందికి దృష్టి పోర్టల్ లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల డేటాను అప్డేట్ చేయడంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. జిల్లాలో ఉన్న 3000 మంది ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దృష్టి పోర్టల్ ద్వారా లబ్ధి చేకూర్చుడానికి డేటాను అప్డేట్ చేయడం జరిగిందన్నారు. ప్రత్యేక ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణను ఇచ్చి ప్రత్యేక అవసరాలు గల పిల్లల డేటాను సేకరించడం కోసం రాష్ట్ర బృందం జతిను,చౌహాన్ లు పరిశీలకులుగా హాజరయ్యారని వివరించారు. జిల్లా సహిత విద్య సమన్వ యకర్త డాక్టర్ ఎస్పి పుల్లన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నిర్వహించాల్సిన సేవా కార్యక్రమాలను ప్రత్యేక ఉపాధ్యాయులందరికీ వివరించారు.

# సమాజానికి రోల్ మోడల్‌గా విద్యార్థులు నిలవాలి


## - కళాశాల ప్రిన్సిపాల్ రవి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** సమాజానికి రోల్ మోడల్‌గా ప్రభుత్వ ఉర్దూ కళాశాలకు చెందిన ప్రతి విద్యార్థి నిలవాలని ప్రభుత్వ ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో కళాశాల వార్షికోత్సవం కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును మార్చేదే తరగతిగది అన్నారు. ప్రతి విద్యార్థి జీవన విధానం అనేది నేర్చుకోవాలని కోరారు. యువత దేశానికి అవసరం కాబట్టి బాధ్యత రాహిత్యం అనేదిలేక పోతే సమాజం అభివృద్ధి జరగదని చెప్పారు. జీవితంలో మచ్చలేకుండా జీవించాలని కోరారు. క్రమ శిక్షణ అనేది ప్రతి విద్యార్థికి ముఖ్యం అన్నారు. లక్ష్యం అనేది కూడ ప్రతి విద్యార్థిలో ఉండాలని కోరారు. క్రమ శిక్షణ లేని జీవితం వెన్న ముక్క లేని జీవితం లాంటిదని తెలిపారు. ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రయత్నం చేస్తునే ఉండాలని కోరారు. గొప్ప గొప్ప వ్యక్తులు కూడ నిరు పేద కుటుంబం నుండి వచ్చిన వారే అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థి అలాంటి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఆదర్శంగా తీసు కోవాలని కోరారు. విద్యార్థుల్లో అభివృద్ధి కనిపించక పోతే ఎక్కడ వేసిన గొంగళి లాగే అలాగే ఉండి పోతారని తెలిపారు. పరీక్షలు సమయం దగ్గర పడుతున్నదని కాబట్టి సెల్ ఫోన్ ను పక్కన పెట్టి చదవాలని కోరారు. సమయం అనేది చాలా విలువైనది అని కాబట్టి సమయాన్ని వృధా చేయరాదని కోరారు. బాధ్యత గల వ్యక్తులుగా సమాజంలో ఉండాలని చెప్పారు. విద్యార్థులకు చదువు కొనేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నదని కాబట్టి పట్టు దలతో చదవాలని కోరారు. అధ్యాపకుల సలహాలు తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. చెడు అలవాట్లుకు దూరంగా ఉండాలని కోరారు. మైనార్టీ ఆడపిల్లలు మధ్యలోనే చదువును ఆపి వేయకుండా ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. తల్లిదండ్రులను నచ్చ జెప్పి నేను చదువు కొంటానని విద్యార్థులు భరోసా ఇవ్వాలని కోరారు. ఇంటర్ పూర్తి అయిన తర్వాత పెళ్లి ఆలోచన పెట్టుకోకుండా ఉన్నతమైన విద్యాను చదువుకోవాలని చెప్పారు. క్వాంటం సాంకేతిక తల రంగంలో విద్యార్థులు రాణించాలని కోరారు. భిన్న త్వంలో ఏకత్వం కలిగిన దేశం ఉంది అంటే అది భారత దేశం ఒక్కటే అన్నారు. జీవన విధానం మెరుగు ఉండాలనే ఆలోచన ప్రతి విద్యార్థిలో రావాలని కోరారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. పుట్టుకతోనే ఎవరూ చెడ్డ వాడు కాడని చెప్పారు. మంచి స్నేహం అనేది జీవితం బంగారు బాటలు వేస్తుందని చెడు స్నేహం అనేది జీవితం నాశనం చేస్తుందని చెప్పారు. అనంతరం చదువులో, సంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ రవి, కళాశాల ఛైర్మన్ అబ్దుల్ గఫార్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా జాతికి మణిపూస సరోజిని నాయుడు

## - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయంతి వేడుకలు
## - డాక్టర్ బాలకొండ గంగాధర్



**వేంపల్లె – సూర్య వాస్తవం :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సరోజిని నాయుడు జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చరిత్ర అధ్యాపకుడు డా. బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో సరోజిని నాయుడు అగ్రగామిగా నిలిచారని తెలిపారు. స్వాతంత్ర సమరంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, స్వాతంత్రానంతరం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర తొలి మహిళా గవర్నర్‌గా, భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన తొలి భారతీయ మహిళగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ఆమె ప్రేరణగా నిలిచారని చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ సి. నాగేంద్ర మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, సరోజిని నాయుడు వంటి మహనీయులు అందరికీ ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలుగు శాఖాధిపతి డా. ఎల్. నాగలక్ష్మి దేవి మహిళా విద్యార్థులు స్వయంకృషితో ఎదగాలని సూచించారు. అలాగే గ్రంథాలయ శాఖాధిపతి పొట్లన్నగారి మాధవరావు చరిత్రలో మహిళల విశిష్ట పాత్రను ప్రస్తావించారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మొదటి సంవత్సరం విద్యార్థిని సిరిగిరెడ్డి రాజేశ్వరి సరోజిని నాయుడు జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి నీల కిరణ్మయి, షఫీ ఉద్దీన్, పీడీ తేజేంద్ర, ప్రసాద్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అరవింద్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలి

## - నల్లమాడ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జీసిడిఓ అనిత





**శ్రీసత్యసాయిబ్యూరో – సూర్యవాస్తవం:** కేజీబీవీలో విద్యను అభ్యశి స్తున్న పదవ తరగతి ఇంట ర్మీడియట్ విద్యార్థులు త్వరలో జరగనున్న పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించ డానికి కృషి చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష జీసి డిఓ అనిత కేజీబీవీ ఎస్ఓ లక్ష్మిని ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గం నల్లమడ కేజీబీవీ పాఠశాలను జిసిడివో ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీలో జరుగుతున్న ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్స్ ప్రాక్టికల్స్ పరీక్షలను ఆమె పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందు తున్న పథకాలు విద్య వైద్యం భోజన ఇతర సౌకర్యాలపై ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇస్తున్న పాలు కూరగాయలు గుడ్లు ఇతర వస్తువులు నాణ్యంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం పాఠశా లలో పనిచేస్తున్న సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. విద్యార్థినిలకు సకాలంలో అల్పాహారంతో పాటు భోజనం వడ్డించాలని ఎస్ఓను ఆదేశించారు. అదేవిధంగా పరీక్షలలో మంచి ఫలితాలు కూడా సాధించాలని సూచించారు. విద్యార్థినిలకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని

# సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలి

## - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి




**డోన్ – సూర్య వాస్తవం :** తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో మంగళగిరిలో శుక్రవారం నిర్వహించిన పార్లమెంట్ పార్టీ కమిటీ విధులు బాధ్యతలు క్యాడర్ నిర్వహణ – నాయకుడు లక్షణాలపై పార్లమెంట్ పార్టీ కమిటీ సభ్యులకు నిర్వ హించిన శిక్షణ తరగతుల" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి తెలిపారు. అదేవిధంగా బూత్ మేనేజ్‌మెంట్, ఎన్నికల వ్యూహాలు, సంస్థాగత బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయిలో క్రమబద్ధమైన వ్యవస్థ ఎంతో ముఖ్యమని పేర్కొ న్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లే బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని ఆయన సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ఆపదలో ఉన్న మహిళలకు

# తక్షణ రక్షణ శక్తి యాప్!

**- శక్తియాప్‌పై అవగాహన కల్పించిన అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా**





**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :** అనంతపురంలోని అబ్బాస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు శక్తి యాప్, బాల్యవివాహాలు, ఫోక్సో, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు పలు సామాజిక సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శక్తి యాప్ ఉపయోగాలు అంశాలపై మాట్లాడుతూ..... మహిళల భద్రత కోసం రూపొందించిన ఈ యాప్ ద్వారా ప్రమాద సమయంలో ఒక క్లిక్‌తో పోలీసు సహాయం పొందవచ్చని తెలిపారు. యాప్‌లోని ఎస్ ఓ ఎస్ ఫీచర్, ట్రాకింగ్ వ్యవస్థ, కాంటాక్ట్ అలర్ట్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

**బాల్య వివాహాల దుష్ప్రభావాలు**

బాల్యవివాహాలు చట్టపరంగా నేరమని, అటువంటి వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తాయని స్పష్టం చేశారు. అలాంటి ఘటనలు గమనించిన వెంటనే 1098 లేదా స్థానిక పోలీసులను సమాచారమివ్వాలని సూ చించారు.

**ఫోక్సో చట్టం పై అవగాహన**

పిల్లలపై లైంగిక దాడులు, వేధింపులు చేసే వారిపై ఈ చట్టం కఠిన శిక్షలను విధిస్తుందని వివరించారు.పిల్లల భద్రత కోసం తల్లిదండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

**గంజాయి వినియోగం అనర్థాలు**

గంజాయి వంటి మత్తు పదార్థాలు వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

**సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి**

విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా లింక్‌ను క్లిక్ చేసే ముందు దాని విశ్వసనీయతను సరిచూసుకోవాలని సూచించారు. సాంకేతిక విజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని ఆయన తెలిపారు.ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ, డిజిటల్ ఫ్రాడ్స్ , తదితర నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.1930 నంబర్‌కు కాల్ చేసి సైబర్ క్రైమ్‌ను వెంటనే నివేదించవచ్చని తెలియజేశారు.

# ఉల్లాసం నుంచి ఉసూరుమనిపించే విషాదం..!

**- రోడ్డు ప్రమాదంలో భర్త మృతి**
**- భార్య ప్రాణాల కోసం పోరాటం**
**- అనాథలైన ఇద్దరు చిన్నారులు..**
**కంటతడి పెట్టిస్తున్న గుర్రప్ప తోట ఘటన**







**పెళ్లకూరు – సూర్య వాస్తవం :**
తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం గుర్రప్ప తోట వద్ద చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం గ్రామాన్ని విషాదంలో ముంచేసింది. కలవకూరు పంచాయతీ యాడపూడి గ్రామానికి చెందిన గోపి–శైలజ దంపతుల జీవితంలో ఒక్కసారిగా చీకట్లు కమ్ముకున్నాయి. గురువారం రాత్రి కొత్తూరు గ్రామంలోని గిరిజన కాలనీలో జరిగిన కుటుంబ కార్యక్రమానికి హాజరైన దంపతులు, బంధువులతో ఆనందంగా గడిపిన అనంతరం శుక్రవారం తెల్లవారుజామున స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో పెళ్లకూరు మండలం గుర్రప్ప తోట సమీపంలో బైక్‌పై వెళ్తుండగా అదుపు తప్పి జరిగిన ప్రమాదంలో గోపి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన శైలజ పరిస్థితి విషమంగా ఉండటంతో, ఆర్ఎస్ మొబైల్ రూట్ పెట్రోలింగ్ కానిస్టేబుల్ ఎస్.కే. మైఖేల్ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్సై దారం ఆదిలక్ష్మి సంఘటనా స్థలానికి చేరుకుని 1033 అంబులెన్స్ ద్వారా గాయపడిన శైలజను నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన గోపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, శైలజను మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ దంపతులకు ఇద్దరు చిన్న కుమారులు ఉండటంతో కుటుంబం మొత్తం విషాదంలో మునిగిపోయింది. “రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం... ఇప్పుడు ఆ చిన్నారుల భవిష్యత్తు ఏంటన్న ఆందోళన” గ్రామస్తులను కలిచివేస్తోంది. ఈ ఘటనపై ఎస్ఐ దారం ఆదిలక్ష్మి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# పలు పాఠశాలలను తనిఖీ

**- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించిన,డిఈఓ**



**ప్యాపిలి –సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రెడ్డి, పి.ఆర్.పల్లి ఉన్నత పాఠశాల, హుసేనాపురం ఉన్నత పాఠశాల, బూరుగల ఉన్నత పాఠశాల, సీతమ్మ తండా ఆశ్రమ పాఠశాల, నేరేడుచర్ల మోడల్ ప్రాథమిక పాఠశాల,బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల మరియు కస్తూరిబా పాఠశాలలను సందర్శించడం జరిగింది. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ ఫైనల్ పరీక్షలు తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతి గురించి 100% ఉత్తీర్ణత సాధించడానికి ఏ విధంగా విద్యార్థులను సన్నధం చేయాలో, వారికి బోధన మాత్రమే కాకుండా బలురు మరియు బాలికలకు అవసరమైన అన్ని విషయాలలో కావలసిన సలహాలు సూచనలు ఇస్తూ వారి అభివృద్ధికి తోడ్పడాలని సూచించడం జరిగింది. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో తనిఖీల భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట నిర్వాహకులకు తగిన సూచనలు చేయడం జరిగింది. ఉదయం 8.00 గంటలకు పి.ఆర్ పల్లె ఉన్నత పాఠశాలలో సబ్జెక్టులు ఉపాధ్యాయులు కాకుండా ఇతర ఉపాధ్యాయులు ఉండడంతో ఉపాధ్యాయుల మీద ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది మరియు 55 విద్యార్థులకు గాను 9 మంది విద్యార్థులు మాత్రమే ఎనిమిది గంటలకు హాజరు కావడం జరిగింది. కావున ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు జిల్లా ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ జగన్మోహన్ రెడ్డి, మండల విద్యాధికారులు మహేశ్వర్ రెడ్డి వెంకటేశ్వర నాయక్, సీఆర్పీలు రామాంజనేయులు, నవీను పాల్గొన్నారు.





# మంత్రి నారా లోకేష్‌కు వివాహ ఆహ్వానం

**- పులివెందులకు రావాలని కోరిన ధనుంజయ రెడ్డి**



**పులివెందుల– సూర్య వాస్తవం :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్‌ని కుప్పం నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్ స్వర్ణాంధ్ర 2047 ప్రతినిధి ఓబుళరెడ్డి ధనుంజయ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి తన వివాహానికి హాజరుకావాలని కోరుతూ మంత్రి లోకేష్ కి పెళ్లి పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు. పులివెందుల నియోజకవర్గం, వేముల మండలం,నారేపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ టీడీపి నాయకులు మోపురి దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ ఓబుల్ రెడ్డి వెంకటరమణారెడ్డి కుమారుడైన ధనుంజయ రెడ్డి వివాహం మార్చి 4వ తేదీన పులివెందులలో జరగనుంది. ఈ శుభకార్యానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వ దించాలని ఆయన మంత్రిని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్ తో కలిసి ధనుంజయ రెడ్డి మంత్రి లోకేష్‌ను కలిశారు. వివాహ ఆహ్వాన పత్రికను స్వీకరించిన మంత్రి లోకేష్ ధనుంజయ రెడ్డికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్కే వ్యాలీ కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రతిష్టాత్మక ప్లేస్మెంట్లు

**- ప్రముఖ కంపెనీలలో గెట్ అవకాశాలు**
**- లక్షల వేతనాలతో ఎంపిక**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయం (ఆర్కే వ్యాలీ) కెమికల్ ఇంజనీరింగ్ విభాగం నాలుగో సంవత్సరం విద్యార్థులు ప్రముఖ కంపెనీల్లో ప్లేస్మెంట్లు సాధించి విశ్వ విద్యాలయానికి గౌరవం తెచ్చారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థలో గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రెయినీ (గెట్) కార్యక్రమంలో పి. దస్తగిరి భాష, జీ. విశ్ణువర్ధన్ రెడ్డి, కే. లక్ష్మీ దీపిక, ఎం. దివ్యలక్ష్మి ఎంపికయ్యారు. వార్షిక వేతనం రూ.7.5 లక్షలుగా నిర్ణయించబడింది. అలాగే డెక్కన్ ఫైన్ కెమికల్స్ సంస్థలో పి. దస్తగిరి భాష, జీ. విశ్ణువర్ధన్ రెడ్డి, ఎం. దివ్యలక్ష్మి, కే. నితిన్, కే. లక్ష్మీపతి, పి. హేమంత్ కుమార్ ఎంపికయ్యారు. వార్షిక వేతనం రూ.4.75 లక్షలు (రూ.4,75,000)గా ఉంది. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి, కెమికల్ ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ సభ్యులు కోటేశ్వరి, సౌజన్య, సురేష్, చంద్రశేఖర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ సుందర్ విద్యార్థులను అభినందించారు.

# జాతీయ స్థాయి ‘కాన్‌వల్వ్ 4.0’లో ఆర్కే వ్యాలీ జట్టు విజయం

**- దేశవ్యాప్తంగా 8 వేల మందిలో మెరిసిన ‘ట్విలైట్’ బృందం**

**- బహుళ ప్రతినిధి వ్యవస్థల విభాగంలో ప్రథమ స్థానం**

**వేంపల్లె – సూర్య వాస్తవం:** జాతీయ స్థాయి పాన్–ఐఐటి హ్యాకథాన్ ‘కాన్‌వల్వ్ 4.0’లో ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఆన్‌లైన్ ప్రశ్నోత్తర పోటీ, నమూనా ప్రదర్శన తదితర పలు దశల్లో నిర్వహించిన ఈ హ్యాకథాన్‌లో దేశవ్యాప్తంగా సుమారు 8 వేల మంది పాల్గొన్నారు. ‘బహుళ ప్రతినిధి వ్యవస్థలు’ అంశంలో ఉత్తమ 15 జట్లను ఎంపిక చేసి, ఈ నెల 9, 10, 11 తేదీలలో ఐఐటి మద్రాస్, క్యూడ్రాంట్ సంస్థ సంయుక్తంగా తుది పోటీలు నిర్వహించాయి. ఈ పోటీల్లో బిట్స్ పిలానీ, ఐఐటి వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల విద్యార్థులు పోటీపడగా, ట్రిపుల్ ఐటీ ఆర్కే వ్యాలీకి చెందిన ‘ట్విలైట్’ జట్టు విజేతలుగా నిలిచింది. జట్టు సభ్యులు పడిగల కృష్ణ కౌశిక్, కోండ్రా స్వర్ణాంజలి తమ ప్రతిభతో ప్రథమ స్థానం సాధించారు. విజేతలకు రే–బాన్ మెటా కళ్లజోడులు, జ్ఞాపిక (షీల్డ్), ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేతలను ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ఎవిఎస్ఎస్. కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవి కుమార్, విభాగాధిపతి రత్న కుమారి, సుధాకర్ రెడ్డి, డి. కోనప్ప తదితరులు అభినందించారు.



# నారాయణ పాఠశాలలో ముందస్తు దసరావేడుకలు

**కదిరి –సూర్య వాస్తవం :** కదిరి నారాయణ పాఠశాలలో నారాయణ పాఠశాలలో ముందస్తు మహాశివరాత్రి వేడుకలు పట్టణంలోని కదిరి నారాయణ పాఠశాలలో విజయదశమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు నారాయణ పాఠశాలల ఏజీఎం రమేష్ బాబు, ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఎం సర్ఫరాజ్ ఖాన్ పటాన్ పర్యవేక్షణలో వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... పాఠశాలలో ముందస్తుగా పండుగ వాతావరణాన్ని తలపించే విధంగా పాఠశాల అలంకరణతో పాటు విద్యార్థిని విద్యార్థులు పండుగ విశిష్టత గురించి పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు క్లుప్తంగా తెలియజేశారు అనంతరం తీర్థప్రసాదాలు అందరికీ పంచిపెట్టారు విద్యార్థిని, విద్యార్థుల సాంప్రదాయ దుస్తులు చూప రులకు ఎంత గానో అలరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సర్ఫరాజ్ ఖాన్ పఠాన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పండుగ విశిష్టతను తెలియజేసే విధంగా విద్యను బోధిస్తున్నామని



తెలిపారు అనంతరం విద్యార్థిని విద్యార్థులు తెలుగు సంప్రదాయాన్ని ఉట్టిపడేలా వేషాధారణ అందరిని అలరించి ,ఆకట్టుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు అనంతరం వారికి మిఠాయిలను పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల అకడమిక్ డీన్ జి విష్ణువర్ధన్ రెడ్డి, ఏవో జక్రియ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రెడ్డి హరిత, ఈ కిడ్స్ రాసినేని హరిత, ఈ చాంప్స్ నియామత్ మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా
# " స్పర్శ" కుష్టు వ్యాధి ప్రజలకు అవగాహన

**- డాక్టర్ జయలక్ష్మి, డిఎల్ఏటిఓ**


**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం :** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు (గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధిపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించడం కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు 15 రోజులు పాటు విజయవంతంగా స్పర్శ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అందులో భాగంగా ఈరోజు కూడేరు పరిధిలోని బ్రాహ్మణపల్లి లెప్రసీ కాలనీ నందు కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కుష్టు మరియు ఎయిడ్స్ టీ బి నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి ప్రారంభించారు.

అనంతరం కాలనీ నందు నివాసం ఉంటున్న వారికి కుష్టు వ్యాధి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం అవసరమైన వారికి మైక్రో సెల్యులర్ రబ్బర్ చెప్పులను అందజేశారు. కుష్టు వ్యాధి ఒక సాధారణమైన వ్యాధి అన్ని ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం లలో ఉచితంగా చికిత్సలు అందించడం జరుగుతుందని తెలియజేశారు కార్యక్రమం చివరిలో కుష్టి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉషారాణి, పీఎంఓ నాగన్న, ఫిజియోథెరపిస్ట్ రాముడు, రిటైర్డ్ హెచ్ ఈవో లు శివ శంకర్ రావు, దేవప్రసాద్ డిపిఎమ్ఓస్ రామదాసు, తిప్పేస్వామి,మరియదాసు ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన భూమిరెడ్డి ఉమాదేవి



**వేమల– సూర్య వాస్తవం :** రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ తూగుట్ల రాఘవ రెడ్డి కుమారుడు శ్రీనివాసరెడ్డి ఆస్పత్రుల్లో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం వేముల మండలం పెద్ద జుటూరు గ్రామంలో వారి స్వగృహానికి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమా దేవి వెళ్లి పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## ఘనంగా తిమ్మమ్మ మర్రిమాను ఉత్సవాలుకు రండి తరలి రండి

**తనకల్లు –సూర్య వాస్తవం:** తిమ్మమ్మ మర్రిమాను వద్ద శివరాత్రి ఉత్సవాలు 14/15/16/ తేదీల్లో ఘనంగా నిర్వహిస్తారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్సవాలుభక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా భారీగా




ఏర్పాట్లు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమానులో శనివారం నుంచి మూడు రోజులు పాటు శివరాత్రి ఉత్సవాలు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శివరాత్రి ఉత్సవాలుకు హాజరైన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు భారీగా ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికే టిడిపి శ్రేణులతో కలిసి అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. 14, 15 16వ తేదీలలో జరిగే శివరాత్రి ఉత్సవాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. 15వ తేదీ ఎమ్మెల్యే చొరవతో ఈశా ఫౌండేషన్ వారు కూడా పలు సాంస్కృతిక కార్యక్రమాలో పాలుగొంటున్నారని పేర్కొన్నారు.

## ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు



**అన్నమయ్య బ్యూరో –సూర్య వాస్తవం:**

ఎస్.వి విద్యా మందిర్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ డీజీ రామమూర్తి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. అతిథులుగా రోటరీ క్లబ్ ప్రతినిధి మనోజ్ కుమార్, లయన్స్ క్లబ్ ప్రతినిధి మొహమ్మద్, స్కూల్ సెక్రటరీ డాక్టర్ నాగేంద్ర, డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథి డీజీ రామ మూర్తి మాట్లాడుతూ... విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే విజయాన్ని సాధించగలరని సూచించారు. జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని చెప్పారు. డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ పాఠశాల ప్రతిష్టను పెంచే విధంగా మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. సెక్రటరీ డాక్టర్ నాగేంద్ర విద్యార్థుల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పాఠశాల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆశీర్వాదాలు అందించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్ర మాలతో అందరినీ అలరించారు. కార్యక్రమం ఆనందభరిత వాతావరణంలో ముగిసింది.



## మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డికి ఆహ్వానం



**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 8వ తరం 12వ మఠాధిపతి పట్టాభిషేక మహోత్సవానికి మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డిని మఠాధి పతుల సోదరులు శ్రీ దత్తాత్రేయ స్వామి వారు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సత్కరించి ఫిబ్రవరి 26వ తేదీన బ్రహ్మంగారిమఠం నందు జరగబోవు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాముల వారి పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమానికి విచ్చేయవల సిందిగా ఆహ్వాన పత్రికను అందజేశారు.

## మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వేంపల్లె –సూర్య వాస్తవం :** వేంపల్లి 132 కె.వి సబ్ స్టేషన్‌లో మరమ్మత్తులు కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు కరెంట్ ఆఫ్ చేసి మరమ్మతులు చేస్తున్నట్టు ఎ ఈ జి. సుబ్బరాయుడు తెలిపారు. వేంపల్లి టౌను హనుమాన్ సర్కిల్ గాజులపేట, కడప రోడ్డు ఆర్టిసి బస్టాండ్ ఏరియా, గవర్నమెంట్ హాస్పిటల్, షాది ఖానా, ఆర్ అండ్ బి బంగ్లా, అడ్డరోడ్డు, పులివెందుల రోడ్,ఆర్ఎన్ కాలనీ, గండి రోడ్,కాపు వీధి,అమ్మవారి శాల, బిడాలమిట్ట, ఎమ్మార్వో ఆఫీస్, ఇమామ్ నగర్, తిరుమల హాల్, గాంధీ రోడ్, చైతన్య స్కూల్ ఏరియా మరియు వేంపల్లి టౌన్ లో, చింతరాంపల్లి టోటల్ అగ్రికల్చర్ ఏరియా లలో ఉదయం 8 నుండి 10 గంటల వరకు ఈ ఏరియాలలో కరెంటు ఉండదు అని తెలిపారు.

## సాహితీ మూర్తి సరోజిని నాయుడు జయంతి ఉత్సవం

**- నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టే నారాయణరెడ్డి**



**వేంపల్లె –సూర్య వాస్తవం :** భారత స్వాతంత్రోద్యమంలో అగ్రస్థానం దక్కించుకున్న ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు ,సాహితీ మూర్తి మరియు ప్రముఖ రాజకీయ నాయకురాలు సరోజిని నాయుడు అని నారాయణ విద్యాసంస్థల అధినేత కొట్టే నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం సరోజిని నాయుడు జయంతి ని పురస్కరించుకుని నారాయణ పాఠశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొట్టే నారాయణరెడ్డి మాట్లాడుతూ సరోజిని నాయుడు భారత జాతి కవి కోకిలగా పేరు పొందడమే గాక యావత్తు మహిళా జాతికి మణిపూసగా మారిందని అన్నారు. 60 సంవత్సరాల కాలం పాటు కొనసాగిన భారత స్వాతంత్రోద్యమంలో అనేకమంది పురుషులకు ఏమాత్రం తగ్గని విధంగా అటు స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నదని తెలిపారు. మొట్ట మొదటి మహిళా గవర్నరుగా సేవలందించిందన్నారు. సరోజిని నాయుడు లాంటి మహిళలు చరిత్రలో చాలా అరుదుగా ఉంటారని వారిని మనం ఆదర్శవంతంగా తీసుకొని స్వతహాగా మన కాళ్ళ మీద నిలబడడానికి కృషి చేయాలని మహిళా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్, మున్నా, సుదర్శన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిలిం నగరంలో శరణి పొంగూరును కలిసిన వేణుగోపాల్ రెడ్డి

**వేంపల్లె –సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్యులు నారాయణ కుమార్తె, నారాయణ స్కూల్ , కాలేజీ డైరెక్టర్ శరణి పొంగూరు ఫెమినా అవార్డ్ పొందిన సందర్భంగా, ఫిలిం నగరంలో టీడీపీ యువ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి శరణి పొంగూరుని అభినందిస్తూ, "విద్యా రంగంలో ఆమె



చేసిన సేవలు, విద్యార్థులకు ఇచ్చిన మార్గ దర్శకత్వం, సమాజ సేవలకు గుర్తింపు పొందినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఆయన మాట్లాడుతూ, యువతకు ఆమె ఆదర్శంగా నిలిచే వ్యక్తిగా, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఊరేగింపు

**ప్యాపిలి –సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం చంద్ర పల్లి గ్రామ పొలిమేర నందు వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉచ్చ విగ్రహ ఊరేగింపు గ్రామ భక్తాదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ యాదవ్ మాజీ సర్పంచ్ జయసుధ గ్రామ పెద్దలు ప్రజలు ఆధ్వర్యంలో



ఊరేగింపు అట్టహాసంగా జరిగింది భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విదేశీ నిధులపై ఆధారపడిన

# సేవ్ ఆర్ డి టి. ఐ ఎఫ్‌సిఎల్ పొడిగింపు కీలకం

- నిబంధనలు కఠినం ఎఫ్ సి ఆర్ రెన్యూవల్ కోసం సేవ్ ఆర్డిటి కసరత్తు
- ఫ్రెండ్వల్ లేకుంటే ప్రాజెక్ట్ సేవ్ ఆర్డిటి కోసం ఆందోళనలు
- ఎస్ఫీఆర్ఎ రెన్యువల్ కోసం సేవ్ ఆర్డిటి పరుగులు పత్రాలు పూర్తి లేకపోతే నిధులు నిలిపే ప్రమాదం
- ఉద్యమానికి సిద్ధం - బిఎస్పీ




**రాయదుర్గం -సూర్య వాస్తవం:** నేడు స్థానిక ఆర్డిటి ప్రధాన కార్యాలయంలో ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ అయిన మాంచో ఫెర్రర్ ని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అయిన చిందనూరు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి, రాయల సీమ జోన్ కో-ఇంచార్జి మరియొక రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకె కుళ్లాయప్ప, జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్యులు హరిప్రసాద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ అయిన మాంచో ఫెర్రర్ కి బుకే అందించి, శాలువతో సత్కరించి,గత కొన్ని నెలలుగా జరుగుతున్న సేవ్ ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఐ రెన్యువల్ సమస్య పై ఆయనను విషయాలు అడిగి తెలుసుకున్నారు..

ఈ చర్చలో భాగంగా ప్రభుత్వం వారు ఎస్ఫీఆర్ఎ రెన్యువల్ చేస్తామనే హామీ ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఎటువంటి అనుమతులు అధికారికంగా అందలేదని ఇదే పరిస్థితి కొనసాగితే ఆర్డిటీ కి సంబంధించిన వైద్య సేవలు నిలిపివేయడంతో పాటు, ఆర్డిటి ఆసుపత్రి లు మూసివేయడం జరుగే పరిస్థితులు నెలకొన్నాయి, అని బహుజన సమాజ్ పార్టీ నాయకులకు మాంచో ఫెర్రర్ తెలపడం జరిగింది. కావున ప్రభుత్వ అనుమతుల కోసం వేచిసూసే పరిస్థితి తప్పా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో సంస్థ ఉంది అని, స్థానిక నిధుల ద్వారా అతి కష్టం మీద ప్రస్తుతం సేవలు కొనసాగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ఆర్డిటి ఎస్ఫీఆర్ఐ రెన్యువల్ జరగకపోతే మొత్తం సేవలు నిలిపివేయడంతో పాటు, ఆర్డిటి సంస్థ ను నడపలేమని మాంచో ఫెర్రర్ బిఎస్పీ నాయకులకు తెలపడం జరిగింది..

తరువాత బిఎస్పీ రాష్ట్ర నాయకులు అయిన చిందనూరు నాగరాజు రాష్ట్ర కార్యదర్శి మరియు రాయలసీమ జోనల్ కో-ఇన్చార్జి మరియు మరియొక రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం మాంచో ఫెర్రర్ తో మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల కోసం ఆర్డిటి సంస్థ సేవలు, బహుజనుల కోసం ఆర్డిటి విద్య, వైద్యం అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందనీ, సంస్థ సేవలు నిలిపి వేయడంతో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ, బహు జనులకు తీవ్ర ప్రభావం వారిమీద పడుతుందని, వారి జీవితాలు ఆర్డిటి పై ఆధారపడి ఉన్నాయని, అంతే కాకుండా దాదాపు 3000 మంది ఆర్డటి ఉద్యోగస్తులు రోడ్డున పడే పరిస్థితులు నెలకొన్నాయి అని, ఇందులో అన్ని సామాజిక వర్గాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారని దాదాపు 99% శాతం స్థానికులు, భారతీయులేననీ, మరీ ముఖ్యంగా ఇందులో 47% మహిళా ఉద్యోగులే ఉన్నారు అని తెలిపారు. అంతేకాకుండా సంవత్సరానికి 8లక్షలకు పైగా వైద్య సేవలు పొందుతున్నారని, అనంతపురం జిల్లాలో 47% శాతం వైద్య సేవలు ఆర్డిటి ఆసుపత్రుల ద్వారా అందజేస్తున్నారని, కావున ఆర్డిటి ఎస్ఫీఆర్ఐ రెన్యువల్ జరగకపోతే లక్షల మంది పేద ప్రజలు నష్టపోయే అవకాశముంటుందని, ఇదే పరిస్థితితులు కొనసాగితే బిఎస్పీ జిల్లా కమిటీ ద్వారా ఈ సమస్యను బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకత్వంతో చర్చించి రాష్ట్ర నాయకత్వం ద్వారా బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్ కుమారి మాయావతి దృష్టి కి కూడా తీసుకెళ్లి కేంద్ర స్థాయిలో ఢిల్లీలోని పార్లమెంట్ లో ఎంపీ లను కూడగట్టి, పార్లమెంట్‌లో ఆర్డిటి ఎస్ఫీఆర్ఐ రెన్యువల్ సమస్య పై చర్చలు జరిగేలా,

కేంద్ర ప్రభుత్వంలో చలనం వచ్చేలా ఆర్డటి ఎస్ఫీఆర్ఐ రెన్యువల్ జరిగేలా బిఎస్పీ ముందుండి కేంద్ర స్థాయిలో ఉద్యమాన్ని తీసుకెళ్లి కచ్చితంగా ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ,బడుగు, బలహీన వర్గాల ప్రజలందరికీ న్యాయం జరిగేలా తిరిగి సేవలు కొనసాగేలా కచ్చితంగా కృషి చేస్తామని, ఈ సందర్భంగా ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ గారికి మరియు మీడియా వారికి తెలియజేయడం జరుగుతున్నది.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్**



**శ్రీ సత్య సాయి బ్యూరో -సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేవిజయ్ ఆనంద్ కలెక్టర్లను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల సన్నద్ధత - పరీక్షా కేంద్రాల ఏర్పాటు, ప్రశ్నాపత్రాల భద్రత, పోలీస్ బందోబస్తు, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆదేశించారు. పరీక్షలు ప్రశాంతంగా, పార దర్శకంగా నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సానుకూల ప్రజా అవగాహన కార్యక్రమాలు మరియు ఏజెంట్ స్పేస్‌లో డాక్యుమెంట్ అప్‌లోడ్ -- ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపు, శాఖల వారీగా సమాచారాన్ని సమయానుకూలంగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆర్ & బి శాఖ అంశాలు -- కోర్టు భవనాల నిర్మాణ స్థలాల ఎంపిక, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో స్థల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జాతరకు వచ్చే సామాన్య భక్తులకు

# సులభతరంగా అమ్మవారి దర్శనాన్ని కల్పించాలి

**- అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఆర్డీవో ఏ శ్రీనివాసులు**



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** ఈ నెల 18,19 న జరగనున్న గంగమ్మ జాతర సందర్భంగా సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించేలా చొరవ చూపాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ దీరజ్ కునుబిల్లి, ఆర్డీవో ఏ.శ్రీనివాసులు అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గంగమ్మ దేవత ఆలయ ప్రాంగణంలో రాయచోటి డి. ఎస్పీ కృష్ణమోహన్, టిడిపి నాయకులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి, ఆలయ చైర్మెన్ వెంకటేశ్వర్లు, ఆలయ ఈ. ఓ శ్రీనివాసులు తో కలిసి మండల స్థాయి అధికారులు సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఏటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని వారు సూచించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అదనపు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. జాతర జరిగే మూడు రోజులు విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికి అక్కడ ముందస్తుగా ఏర్పాట్లు చేపట్టాలనీ వారు సూచించ్చారు. శానిటేషన్, మరుగుదొడ్లు, స్నానపుగదులు మహిళా భక్తులకు యిబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. లక్షలాది మంది భక్తులు జాతరకు తరలిరానుండడంతో భక్తులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి క్యూలైన్ల వద్ద సౌకర్యాలు కల్పించి తాగునీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. జాతర మూడు రోజులు ఆర్టిసి వారు ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు మంచినీళ్ల ప్యాకెట్లు, వాటర్ బాటిల్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసెలా దాతలను ప్రోత్సహించాలన్నారు. ఈ ఏడాది విఐపి పాసులు రద్దు చేయడంతో రూ.300 టికెట్స్ ఏర్పాటు చేయడం, కొంత మేర సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకుని వారికి సులభతరంగా అమ్మవారి దర్శనాన్ని కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా లక్కిరెడ్డిపల్లె జర్నలిస్టులు, రాయచోటి మురళి కోచింగ్ సెంటర్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి లతో పాటు దాతల సహకారంతో ఈ ఏడాది కూడా భక్తుల సౌకర్యార్థం నీళ్ల ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల బాటిల్లు పంపిణీ చేసేందుకు ప్రోత్సాహం చూపాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రాంతికుమార్ , టిడిపి నాయకులు మదన్, మార్కెట్ చైర్మెన్ షఫీ నాయక్, ఆలయ పూజారులు చంద్ర, రెడ్డి శేఖర్,గంగయ్య, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ఆలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు



# ఆధార్ సంబంధిత సేవలను వినియోగించుకోవాలి

**- మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పురపాలక సంఘ పరిధిలో నిర్దేశించిన విద్యాసంస్థల యందు నిర్వహించు ఆధార్ సంబంధిత సేవలను విద్యార్థులు వినియోగించుకొనవలనని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ పేర్కొన్నారు. భారతదేశంలో ఆధార్ ఒక విశిష్ట గుర్తింపు కార్డుగా ఉన్న నేపథ్యంలో ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని అయినప్పటికీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆధార్ కార్డు ల బయోమెట్రిక్ అప్డేషన్ మరియు డాక్యుమెంట్ అప్డేషన్ పెండింగ్ ఉన్నందున వాటి పరిష్కారం కొరకు నిర్వహించు ఆధార్ స్పెషల్ క్యాంప్స్ ను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని వాటిలో భాగంగా ఫిబ్రవరి 16, 17 మరియు 18 వ తేదీలలో కదిరి రోడ్డులో గల న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు మరియు 19, మరియు 20 తేదీల యందు శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముద్దనూరు రోడ్డు నందు ఆధార్ స్పెషల్ క్యాంప్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో వీటిని విద్యార్థులు సద్వినియోగపరచుకొనవలెనని కమిషనర్ పేర్కొన్నారు.

# రాయడం చదవడం నేర్చుకోండి

**- పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ**



**శ్రీ సత్య సాయిబ్యూరో -సూర్య వాస్తవం :** చదువురాని నిరక్షరాస్యులు రాయడం చదవడం నేర్చుకోవాలని పుట్టపర్తి ఆర్డివో సువర్ణ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కొత్తచెరువు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షరాంధ్ర కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్య నేర్చుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. నేటి సమాజంలో నేరాలు పెరిగిపోతున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరికి విద్య పైన కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు కొత్త వ్యక్తులు ఎవరైనా ఫోన్లు చేసి ఓటిపిలు అడిగినప్పుడు చెప్పకూడదని అన్నారు విద్య నేర్చుకున్నందుకు వయసుతో పనిలేదని చెబుతూ కరెన్సీ నోట్లు, గడియారం వాటిని ఉదాహరణగా చూపించి వివరించారు. ప్రధానంగా మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు విలువలున్న కూరగాయలు ఆకుకూరలు బాగా తినాలని సూచించారు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించి ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉల్లాస్ అక్షరాంధ్ర పర్యవేక్షకులు కే సుధాకర్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో నరసింహులు, ఏపీఎం రవీంద్రారెడ్డి ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పలత సీసీలు వాలంటీర్లు, అభ్యాసకులు పాల్గొన్నారు.

# విద్యార్థినిల మధ్య చదువులో పోటీ ఉండాలి

**- కేజీబీవీ విద్యార్థులకు ఆర్డిఓ సువర్ణ పిలుపు**





**శ్రీ సత్య సాయిబ్యూరో -సూర్య వాస్తవం :** విద్యార్థుల మధ్య చదువులు ఉండాలని పుట్టపర్తి ఆర్టీవో సువర్ణ పిలుపునిచ్చారు శుక్రవారం సాయంత్రం శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం కేజీబీవీ స్కూలును సందర్శించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో క్షుణ్ణంగా మాట్లాడి బాగా చదువుకోవాలని అన్నారు. పదవ తరగతిలో డీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థులను దగ్గర తీసుకొని మీరు చదవలేక పోతున్నందుకు కారణాలేంటి అని ఆరా తీశారు. డి గ్రేట్ విద్యార్థులను విద్యలో ప్రోత్సహించాలని ఏ గ్రేడ్ విద్యార్థినిలచే దత్తత స్వీకరించే విధంగా ఇద్దరి మధ్య స్నేహపూర్వక బంధాన్ని కల్పించారు. డీ గ్రేడ్ లో ఉన్న విద్యార్థినిలు బాగా చదివి మంచి ఫలితాలు తీసుకువచ్చిన ఒక్కరికి తాను వ్యక్తిగతంగా ఐదువేల రూపాయలను నగదు ప్రోత్సాహక బహుమ. విద్యార్థినిలు బోధన మెలకువలు పాటించినప్పుడే మంచి ఫలితాలు సాధించడానికి వీలుంటుందని చెప్పారు. సబ్జెక్టు పైన అవగాహన పెంచుకొని కష్టపడి చదవాలన్నారు. అనంతరం విద్యార్థినిలకు వడ్డించే భోజనాన్ని రుచి చూసి బాగా ఉన్నాయని మెచ్చుకున్నారు. అనంతరం ఆర్డీవో సువర్ణను జీసిడీఓ అనిత, ఎస్ఓ సౌజన్య మర్యాదపూర్వకంగా దృశ్యాలువతో సన్మానించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జీసిడిఓ అనిత, ఎస్ఓ సౌజన్య, ఎంపీడీవో శ్రీనివాసులు, తహసిల్దార్ నరసింహులు ఎంఈఓ గోపాల్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.



# కవల పిల్లలకు నామకరణం చేసిన రామ్‌చరణ్, ఉపాసన

**హైదరాబాద్ :** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు తమ కవల పిల్లల పేర్లను ప్రపంచానికి పరిచయం చేశారు. బాబుకు 'శివరామ్', పాపకు 'అన్వీరా దేవి' అని నామకరణం చేసినట్లు రామ్ చరణ్ దంపతులు వెల్లడించారు. ఈ పేర్ల వెనుక ఉన్న ఆధ్యాత్మిక నేపథ్యం, కుటుంబ వారసత్వం గురించి చరణ్ పంచుకున్న విశేషాలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

జనవరి 31న కవలలకు జన్మనిచ్చిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్-ఉపాసన దంపతులు, తాజాగా తమ చిన్నారుల నామకరణ వేడుకను హైదరాబాద్‌లోని తమ నివాసంలో అత్యంత సన్నిహితుల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ కుమారుడికి 'శివరామ్' అని, కుమార్తెకు 'అన్వీరా దేవి' అని పేరు పెట్టినట్లు ఈ జంట అధికారికంగా ప్రకటించింది.

**పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థం..**

పిల్లల పేర్ల ఎంపిక గురించి రామ్ చరణ్ మాట్లాడుతూ, ఇది కేవలం పేరు పెట్టడం మాత్రమే కాదని, ఒక ఆధ్యాత్మిక నిర్ణయమని పేర్కొన్నారు. "పిల్లలకు పేర్లు పెట్టడం మా ఇద్దరికీ చాలా వ్యక్తిగతమైన, ఆధ్యాత్మికమైన విషయం. ఈ ప్రయాణంలో మా తల్లిదండ్రుల సూచనలు మాకు ఎంతో కీలకం. మా కుమారుడి పేరు 'శివరామ్'.. ఇది శివుడు, రాముడు అనే ఇద్దరు దేవుళ్ల ఆదర్శాలకు ప్రతిరూపం. అంతేకాకుండా, మా నాన్న (చిరంజీవి) గారి అసలు పేరు 'శివశంకర్ వరప్రసాద్'లోని కొంత భాగాన్ని కూడా ఇది కలిగి ఉంది. ఇది ఆయనపై మాకున్న కృతజ్ఞతకు నిదర్శనం" అని రామ్ చరణ్ వివరించారు. కుమార్తె పేరు గురించి చెబుతూ.. "'అన్వీరా దేవి' అంటే అపరిమితమైన ధైర్యం, దైవిక శక్తి అని అర్థం. 'వీర' అంటే ధైర్యం, దేవి అంటే శక్తికి చిహ్నం. మా పిల్లలు శక్తివంతంగా, దయతో పెరగాలనే మా ఆకాంక్షకు ఈ పేర్లు ప్రతిరూపాలు" అని రామ్ చరణ్ మురిపెంగా చెప్పుకొచ్చారు.

**రెండోసారి మాతృత్వంపై ఉపాసన స్పందన..**

ముగ్గురు పిల్లల తల్లిగా తన అనుభూతిని పంచుకుంటూ ఉపాసన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మొదటిసారి (క్లిన్ కారా పుట్టినప్పుడు) అంతా కొత్తగా, కొంచెం గందరగోళంగా అనిపించేది. కానీ, ఈసారి మాతృత్వం చాలా ప్రశాంతంగా, స్పష్టంగా అనిపిస్తోంది. ఇప్పుడు నేను చిన్న చిన్న విషయాలకు కంగారు పడకుండా చాలా రిలాక్స్‌డ్‌గా ఉంటున్నాను" అని ఉపాసన తెలిపారు.

"ముగ్గురు పిల్లలను కలిపి చూస్తుంటే కలిగే ఆ తఅప్తి వెలకట్టలేనిది. చరణ్ కూడా పిల్లల బాధ్యతల్లో నాకు ఎంతో తోడుగా ఉంటున్నారు. ముఖ్యంగా క్లిన్ కారాను ఆయనే చూసుకుంటున్నారు" అని ఉపాసన కొణిదెల పేర్కొన్నారు.

**వారసత్వం అంటే తిరిగి ఇవ్వడమే !**

తమ పిల్లలను ఎంతో బాధ్యత గల వ్యక్తులుగా పెంచాలని ఈ దంపతులు లక్ష్యంగా పెట్టుకున్నారు. "మా పిల్లలు సమాజం పట్ల అవగాహనతో, దయతో పెరగాలని ఆశిస్తున్నాము. వారసత్వం అంటే కేవలం ఆస్తులు ఇవ్వడం కాదు, సమాజానికి తిరిగి ఇవ్వడమే నిజమైన వారసత్వం అని మేము నమ్ముతున్నాము" అని ఉపాసన భావోద్వేగంగా పేర్కొన్నారు.

## 26న రష్మిక , విజయ్ దేవరకొండ వివాహం



టాలీవుడ్ జంట విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న త్వరలో పెళ్లిపీట లెక్కబోతున్నారు. ఈనెల 26న వీరి పెళ్లి ఉదరుపూర్‌లోని ఓ ప్యాలెస్‌లో జరగనుంది. ఈ జంటకు గతేడాది అక్టోబర్ 3న హైదరాబాద్‌లో నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ వేడుకను నిర్వహించారు. ఉదరుపూర్‌లో జరగబోయే పెళ్లి కూడా ఇదే తరహాలో చేయటానికి ఇరుకుటుంబాల వారు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అనంతరం హైదరాబాద్‌లో సినీ ప్రముఖుల కోసం రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నట్లుగా సమాచారం.



# నెదర్లాండ్స్‌పై అమెరికా గెలుపు



**చెన్నై:** ఐసిసి టి20 ప్రపంచకప్‌లో అమెరికా తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. శుక్రవారం జరిగిన గ్రూప్-ఎ లీగ్ మ్యాచ్‌లో అమెరికా 93 పరుగుల తేడాతో నెదర్లాండ్స్‌పై గెలిచింది. తొలిగా బ్యాటింగ్ దిగిన అమెరికాజట్టులో సాయితేజ(79)కి తోడు శుభమ్(48) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 196 పరుగుల భారీస్కోర్ చేసింది. హర్మీత్ సింగ్(4/21), షాండ్లే(3/21), మహ్మద్(2/19) చెలరేగడంతో నెదర్లాండ్స్ 15.5 ఓవర్లలో 103 పరుగులకే కుప్పకూలింది. బాస్ డి లీడే (23) టాప్ స్కోరర్. హర్మీత్ సింగ్ దెబ్బకు నెదర్లాండ్స్ ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. అంతర్జాతీయ టి20ల్లో నెదర్లాండ్స్‌ను అమెరికా ఓడించడం ఇదే తొలిసారి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన అమెరికాకు కెప్టెన్ మోనాంక్ పటేల్ (36), షయాన్ జహంగీర్(20) వేగంగా పరుగులు రాబట్టారు. ఆ తర్వాత సంజరు క్రిష్ణమూర్తి (1) విఫలమయ్యాడు. అయితే, సాయితేజ ముక్కామల అర్ధసెంచరీకి తోడు శుభమ్ రంజనె(48నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించడంతో అమెరికా జట్టు భారీస్కోర్ చేసింది. ఆఖరి ఓవర్లలో దూకుడుగా ఆడి జట్టు స్కోరును 196 పరుగులకు చేరింది. నెదర్లాండ్స్ బౌలర్లలో బాస్ డి లీడేకు మూడు, వాన్ బీక్, క్రైల్, ఫ్రెడ్ క్లాసెన్ తలో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ హర్మీత్ సింగ్‌కు దక్కింది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌లు ముగిసేసరికి అమెరికా ఒక గెలుపుతో 3వ స్థానానికి ఎగబాకింది.

## ఉత్కంఠ పోరులో యూఏఈ విజయం..



**న్యూఢిల్లీ:** గ్రూప్-డిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఎఇ)జట్టు బోణీ కొట్టింది. నువ్వా-నేనా అన్నట్లు సాగిన ఉత్కంఠ పోరులో యుఎఇ జట్టు ఐదు వికెట్ల తేడాతో కెనడాపై గెలుపొందింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన కెనడా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 150 పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని యుఎఇ జట్టు 19.4ఓవర్లలో 5వికెట్లు కోల్పోయి 151 పరుగులు చేసి గెలిచింది. యుఎఇ బౌలర్ జునైద్ సిద్ధిఖీ(5/35) వికెట్ల వేటతో కెనడా బ్యాటర్లను దెబ్బకొట్టాడు. హర్ష్ ఠక్కర్(50), దిల్వాల్(34) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఛేదనలో యుఎఇ జట్టును కెనడా బౌలర్ సాద్ బిన్ జఫర్(3/14) చెలరేగంతో 66కే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఆ దశలో మరో వికెట్ పడి ఉంటే మ్యాచ్ చేజారేది. ఆ దశలో ఓపెనర్ ఆర్యన్ష్ శర్మ(74 నాటౌట్), సొహైబ్ ఖాన్(51)లు అర్ధ సెంచరీలతో రాణించి యుఎఇని గెలుపు తీరాలకు చేర్చారు. ఐదో వికెట్‌కు ఆఖరి ఓవర్లో సొహైబ్ ఔట్ కావడంతో ఉత్కంఠ నెలకొంది. మూడు బంతుల్లో ఒక పరుగు అవసరమవ్వగా.. అర్ఫాన్ సింగిల్ తీసి గెలిపించాడు. ఐదు వికెట్ల తేడాతో నెగ్గిన యుఎఇ పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. కెరీర్ బెస్ట్ ప్రదర్శనతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన జునైద్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. వరుసగా రెండో ఓటమితో కెనడా సూపర్-8 అవకాశాల్ని సంక్లిష్టం చేసుకుంది.

# ప్రశాంతంగా ముగిసిన బార్ కౌన్సిల్ ఎన్నికలు

**- 106 ఓట్లకు గాను 100 ఓట్లు పోల్**



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కర్నూలు జిల్లా పత్తికొండలో బార్ కౌన్సిల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం పత్తికొండ బార్ అసోసియేషన్ లో నిర్వహించిన పోలింగ్లో 106 మంది ఓటర్లు ఉండగా వీరిలో వందమంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత క్రమంలో అభ్యర్థులకు ఓట్లు వేయించాలని అభ్యర్థులు విన్నవించుకున్నారు. అయితే ఓటర్లు మాత్రం ఎవరికి ప్రాధాన్యత ఓటు వేశారన్నది బ్యాలెట్ పేపర్లో నిక్షిప్తమైంది. 106 మందిలో ఇద్దరు న్యాయవాదులు మృతి చెందగా మిగతా నాలుగు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాలేదు. సాయంత్రం ఐదు గంటల వరకు ఓటర్ల నిర్వహణ ప్రక్రియ నిర్వహించి బ్యాలెట్ బాక్స్ ను రాష్ట్ర బార్ కౌన్సిల్ కు పంపిస్తున్నట్లు ఎన్నికల విధులు నిర్వహించిన అధికారి వై. మధు బాబు తెలిపారు.

**106 ఓట్లకు గాను 100 ఓట్లు పోల్**

పత్తికొండ ఫిబ్రవరి 13:- రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో కర్నూలు జిల్లా పత్తికొండలో బార్ కౌన్సిల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. శుక్రవారం పత్తికొండ బార్ అసోసియేషన్ లో నిర్వహించిన పోలింగ్లో 106 మంది ఓటర్లు ఉండగా వీరిలో వందమంది ఓటు హక్కును వినియోగించు కున్నారు. మొదటి ప్రాధాన్యత, రెండో ప్రాధాన్యత క్రమంలో అభ్యర్థులకు ఓట్లు వేయించాలని అభ్యర్థులు విన్నవించుకున్నారు. అయితే ఓటర్లు మాత్రం ఎవరికి ప్రాధాన్యత ఓటు వేశారన్నది బ్యాలెట్ పేపర్లో నిక్షిప్తమైంది. 106 మందిలో ఇద్దరు న్యాయవాదులు మృతి చెందగా మిగతా నాలుగు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు రాలేదు. సాయంత్రం ఐదు గంటల వరకు ఓటర్ల నిర్వహణ ప్రక్రియ నిర్వహించి బ్యాలెట్ బాక్స్ ను రాష్ట్ర బార్ కౌన్సిల్ కు పంపిస్తున్నట్లు ఎన్నికల విధులు నిర్వహించిన అధికారి వై. మధు బాబు తెలిపారు.

# 108 అంబులెన్స్ ఉద్యోగులకు వేతనాల పెంపు

**- రాష్ట్రవ్యాప్తంగా హర్షం**
**- "థాంక్యూ సీఎం సార్" అంటూ కరపత్రాల విడుదల**




**నాయుడుపేట - సూర్య వాస్తవం :** ఏపీ 108 అంబులెన్స్ సర్వీస్లో పనిచేస్తున్న ఈఎంర్టీలు, పైలెట్లకు ప్రభుత్వం ప్రకటించిన వేతనాల పెంపుపై రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న జీతానికి అదనంగా నెలకు రూ. 2,000 పెంపు ప్రకటించడంతో పాటు, 5 సంవత్సరాలు, 10 సంవత్సరాల సేవ పూర్తి చేసిన ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంపై 108 అంబులెన్స్ సర్వీస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో "థాంక్యూ సీఎం సార్", "థాంక్యూ భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్" అంటూ కరపత్రాలను విడుదల చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల నుంచే స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు అమల్లోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (హెచ్-138 సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ధన్యవాద కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వానికి, భవ్య కంపెనీకి మంచి పేరు తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంర్టీ మంగళపురి వెంకటేశ్వర్లు, పైలట్ చిట్టెటి సుబ్బారావు, దుప్పల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**పత్తికొండలో..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 108 అంబులెన్స్ సర్వీసులో విధులు నిర్వహిస్తున్న ఈ.యం.టి లు మరియు పైలెట్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం, ఇప్పటికే ఉన్న జీతానికి అదనంగా ప్రతి ఉద్యోగికి నెలకు రూ. 2000 జీతవృద్ధి కల్పించడంతో పాటు, 5 సంవత్సరాలు మరియు 10 సంవత్సరాల సేవ పూర్తి చేసిన సిబ్బందికి ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా 108 అంబులెన్స్ సిబ్బందికి మరింత ఆర్థిక భద్రత మరియు ఉత్సాహం కలిగిందని ఉద్యోగులు తెలిపారు. ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ 108 సర్వీసులో ఏకైక గుర్తింపు పొందిన సంఘం అయిన ఏపీ 108 సర్వీసెస్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ (హ-138, సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ఉద్యోగులు "థాంక్ యు సీఎం సార్ " "థాంక్ యు భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ " అనే ప్లకార్డులను 108 వాహనాల ముందు ప్రదర్శిస్తూ ప్రభుత్వం మరియు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లా డుతూ, "మేము నిర్వర్తిస్తున్న విధుల్లో మరింత నిబద్ధతతో పని చేస్తూ, ఆపదలో ఉన్న ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించి ప్రభుత్వానికి, భవ్య హెల్త్ సర్వీసెస్ సంస్థకు మంచి పేరు తీసుకువస్తాం" అని తెలిపారు. పత్తికొండ మండలం తరపున నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహ మ్మద్ అలీ చెన్నకేశవులు, శాంత రాజు తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుంచి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠంలో శివరాత్రి మహోత్సవాలు ప్రారంభం

**- 15న గోవిందమాంబ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం**





**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం లో శివరాత్రి మహోత్సవం లు వైభవంగా జరుగునట్లు మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ ఉత్సవాలు ఏటి నుంచి ఈనెల 18 వరకు మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాములవారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 15 న శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహో త్సవం అంగరంగ వైభవంగా జరుగుతున్నట్లు తెలిపారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. చలువ పందిరిలో ఏర్పాటు చేశారు. ప్రత్యేక క్యూ లైన్ అన్నదాన కార్యక్రమం పలు సాంస్కృతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

# పని భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం


**- ముఠా వర్కర్స్ యూనియన్ సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి విమర్శలు**



**నాయుడుపేట - సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వ పాలనలో కార్మికులకు పని భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాయుడుపేట మండల సిఐటియు కార్యదర్శి శివకవి ముకుంద విమర్శించారు. శుక్ర వారం నాయుడుపేటలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన ముఠా వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని మేనకూరు పరిశ్రమలు, షాపులు, షాపింగ్ మాల్స్లలో అనేక ఏళ్లుగా మూటలు మోస్తూ కుటుంబాలను పోషిస్తున్న కార్మికులకు ఎలాంటి పని భద్రత లేదన్నారు. ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసినా సరైన ఉద్యోగ అవకాశాలు లేక మూటలు మోస్తూ జీవనం సాగిస్తున్న యువకుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కార్మికుల హక్కులను కాలరాస్తున్న యాజమాన్యాలపై కార్మిక శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని భద్రత, కనీస వేతనం, సామాజిక భద్రత వంటి అంశాల్లో స్పష్టమైన విధానాలు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, పరుశురాం, సాయి కిషోర్, వి.వెంకటేశ్వర్లు, వెంకట ప్రసాద్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ కిరీటం బహూకరణ

**- మఠాధిపతికి అప్పగించిన దేవదాయ శాఖ అధికారులు**



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం 12వ తరం పీఠాధిపతిగా నియామకమైన దివంగత పీఠాధిపతి ప్రధమ కుమారుడు శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి ఫిబ్రవరి 26వ తేదీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠాధిపతిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. శుక్రవారం బ్రహ్మంగారి మఠం నివేదన మందిరంలో పంచాయితీ, పోలీస్ శాఖ అధికారుల సమక్షంలో స్వర్ణ కిరీటం, స్వర్ణ రుద్రాక్ష మాల, స్వర్ణ కంకణాలు, వెండి వస్తువులు తదితర వస్తువులను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి శంకర్ బాలాజీకి అప్పగించారు. నూతన పీఠాధిపతికి ముందు తరం పీఠాధిపతి వస్తువులను అప్పగించడం వారసత్వంగా వస్తోందని బ్రహ్మంగారి మఠం మేనేజర్ ఈశ్వర చారి తెలిపారు. ఈ వస్తువులను పట్టాభిషేకం నాడు నూతన మఠాధిపతి ధరించి బాధ్యతలు చేపడతాడు అన్న ఆలయ అధికారులు..

# బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ పథకాలను పునరుద్ధరించడం పట్ల సిఐటియు హర్షం



**రాయదుర్గం - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 5వ తేదిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరణ పై సమీక్షచేస్తూ రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులకు బోర్డుద్వారా సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల సిఐటియు హర్షం వ్యక్తం చేస్తోంది. గత ప్రభుత్వం 2020 సెప్టెంబర్ 7 వ తేది నుంచి మెమో. 1214 ఇచ్చి సంక్షేమ పథకాలును ఆపేసింది. వీటి పునరుద్ధరణకు సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలను నిర్వహించింది. రాష్ట్రంలోని వేలాది మంది కార్మికులను సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముట్టడి, మంత్రులు, ఎంఎల్ఏ ల ఇళ్ళు ముట్టడి, లేబర్ ఆఫీసులు ముట్టడులు నిర్వహించింది. ఈ పోరాటాల ఫలితంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలను బోర్డు ద్వారా అమలుచేస్తానన్న హామీని అమలు చేయడం పట్ల భవన నిర్మాణ కార్మికులందరి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అదేవిధంగా 2020 సెప్టెంబర్ ఏడవ తేదీ నుండి పెండింగ్ లో ఉన్న క్లైమూలన్నింటినీ పరిష్కరించాలని, ప్రభుత్వం ప్రకటించిన ప్రకటన పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి ఈ బోర్డు ద్వారా కార్మికులకు ఏ తేదీ నుండి పథకాలను అమలు చేస్తారో నిర్దిష్టమైన ప్రకటన చేయాలని కోరుకుంటున్నాం.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**నాయుడుపేట - సూర్య వాస్తవం** : తిరుపతి జిల్లా నాయుడుపేట విద్యుత్ సబ్డివిజన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ తెలిపింది. తుమ్మూరు 33/11 కేవీ, నాయుడుపేట టౌన్ 33/11 కేవీ, జువ్వలపాలెం 33/11 కేవీ సబ్స్టేషన్లలో మరమ్మతుల కారణంగా ఈ అంతరాయం ఉంటుందని నాయుడుపేట పట్టణ ఏఈ ఎన్. శివశంకర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సబ్స్టేషన్ల పరిధిలోని నాయుడుపేట పట్టణం సహా పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. వినియోగదారులు అసౌకర్యాన్ని అర్థం చేసుకుని విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.



# ఊపందుకున్న సభ్యత్వ నమోదు

**- వైసీపీలో క్యాడర్లో కదలికలు**

**కళ్యాణదుర్గం - సూర్య వాస్తవం :** మండల పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో పార్టీ సభ్యత్వ నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియ అత్యంత వేగంగా సాగుతోంది. కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఇంటికీ వెళ్లి కార్యకర్తలు, అభిమానుల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ గొళ్ళ సూరి, టైలర్ శీను, మంజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త వివరాలను పక్కాగా డిజిటలైజ్ చేయడం ద్వారా భవిష్యత్తులో వారికి పార్టీ పరంగా మరింత అండగా ఉండేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను మరింత ముమ్మరం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి కళ్యాణానికి కందిమలాయపల్లె పుర సంస్థానం నుండి సారె, చీరె

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలో ఫిబ్రవరి 15వ తారీఖున జరగనున్న శ్రీ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీశ్రీశ్రీ గోవింద మాంబ సమేత శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవానికి కందిమల్లాయపల్లె పుర సంస్థానం నుంచి గత కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా అందిస్తున్న సారె, చీరె ముత్యాల తలంబ్రాలు, పసుపు, కుంకుమలు ఈ ఏడాది కూడా స్వామివారికి సమర్పించేందుకై పాతూరు రామాలయం, రచ్చబండ వద్ద నుంచి ఫిబ్రవరి 15వ తారీఖున సాయంత్రం 4.00 గంటల నుంచి వైభవంగా ప్రారంభమవుతుంది. కావున కందిమల్లాయపల్లె పుర సంస్థానం ప్రజలందరూ 15వ తారీకు సాయంత్రం 3.00 గంటలకు శ్రీ పాతూరి రామాలయం రచ్చబండ వద్దకు ప్రతి కుటుంబ సభ్యులందరూ తప్పకుండా హాజరుకావాలని.కందిమల్లాయపల్లె పుర సంస్థానంగ్రామ ప్రజలు. తెలిపారు.



# ఇంటి ముంగిటకే టమోటాలు

**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** లక్కిరెడ్డిపల్లి మార్కెట్ నందు టమోటాలు ఉన్నాయని తక్కువ ధరకే ప్రతి ఇంటికి ముంగటకే టమాటాలు అందజేస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ తెలిపారు. ప్రతి ఒక్కరూ మార్కెట్ యార్డు నందు ఉన్న టమోటాలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. తక్కువ ధరకే టమాటాలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పవన్ రమణ బాదుల్లా ముక్తార్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కిందపడి వ్యక్తి మృతి





**బ్రహ్మంగారిమఠం – సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠం మండలంలోని గంగిరెడ్డి పల్లె గ్రామం సమీపము వద్ద నరసన్న పల్లె గ్రామానికి చెందిన కొండ్రెడ్డి ప్రతాపరెడ్డి అనే యువకుడు పొలం పనుల కోసం డ్రిప్పు పైపును ట్రాక్టర్ లో పొలం వద్దకు తీసుకెళుతున్న సమయంలో ట్రాక్టర్ లో కూర్చుని ప్రయాణిస్తుండగా ట్రాక్టర్ అదుపు తప్పడంతో అతను క్రింద పడిపోగా ట్రాక్టర్ వెనుకగాను తలపై ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు విషయం తెలుసుకున్న బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని ఆవేదన వ్యక్తం చేశారు దీనితో నరసన్న పల్లె గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి.

# విద్యార్థిని పరామర్శించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మండలం తొండపాడు గ్రామానికి చెందిన మహాత్మా కాలేజీ విద్యార్థి శివ నిన్నటి రోజున ప్రమాదవషాత్తు బైక్ అదుపు తప్పి కిందపడి గాయ పడిన విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాం తనయుడు యువనేత పామిడి, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గుత్తి పట్టణం మాతృ శ్రీ హాస్పిటల్లో విద్యార్థి శివను పరామర్శించి ప్రమాదా నికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, హాస్పిటల్ కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్,ఎంపీటీసీ జింకల నారాయణ స్వామి, మండల అధ్యక్షులు లక్ష్మి రంగయ్య యాదవ్,ఓం ప్రకాష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ పర్యటన





**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణం గుత్తి మున్సిపాలిటీ లో ఏపీ ఎస్సీ మాల కార్పొరేషన్ చై ర్మన్ విజయ్ కుమార్ విస్తృత తని ఖీలు చేశారు మొదట రజాపురం బాలికలగురుకుల పాఠశాలలో సం దర్శించి అక్కడ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు మరియు భోజనాలు స రిగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు తర్వాత గుత్తి ము న్సిపాలిటీలో గల ఎస్సీ కార్పొరేషన్ భూములు సందర్శించారు కోళ్ల ఫా రం కర్నూల్ రోడ్డు లో గల ఎస్సీ కార్పొరేషన్ భూములను సందర్శించి అక్కడ ఎంత మంది లబ్ధిదారులు ఉంటున్నారు అక్కడి ప్రజలను అడి గి తెలుసుకున్నారు అనంతరం ఎన్టీ ఆర్ సర్కిల్లో గల అంబేద్కర్ కు అం బేద్కర్ విగ్రహానికి పూలమాలలు వే సి జోహార్ అంబేద్కర్ అనే నినాదాలు పలికారు తర్వాత అనంతపురం రోడ్లో గల బండలు పాలిష్ ఎస్సీ కార్పొరేషన్ భూములు పరిశీలించా రు.ఎస్సీ కార్పొరేషన్ భూములు కా పాడుకోవడానికి చట్టపరంగా అన్ని చర్యలు తీసుకొనికబ్జాదారులు కా పాడుకోవడానికి ఎప్పుడు నేను ముందు ఉంటానని తెలియజేశారు ఏపీ ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ మరియు అనంత పురం జిల్లా అధ్యక్షురాలు కొంకిరి క మలమ్మ,గడ్డం ముత్యాలు, జి సినా గప్ప బండల రామాంజనేయులు కోళ్ల రమేష్,మిద్దె ఓబులేసు, పాటిల్ సురేష్, బోయ గడ్డ బ్రహ్మయ్య తదిత రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఖజానాకు రెవెన్యూను అందించే శాఖలు

# రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలి

- మున్సిపల్ మరియు పంచాయతీరాజ్ శాఖలలో జరిగే పనులపై జిఎస్టి వసూళ్లు పక్కాగా జరగాలి
- మోటార్ వెహికల్ వాహనాల షోరూములలో ధరల పట్టిక ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:** రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ అందించే శాఖలు రెవిన్యూ ఆదాయ లక్ష్యాలను అధిగమించాలని, మున్సిపల్ మరియు పంచాయతీరాజ్ శాఖలలో జరిగే పనులపై జిఎస్టి వసూలు పక్కాగా జరగాలని మోటార్ వెహికల్ వాహనాల షో రూములలో ధరల పట్టిక ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శు క్రవారం ఉదయం మదనపల్లి కలెక్టరేట్లోని సమావేశ హాల్లో జిల్లాలో రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని అందించే ఎక్సైజ్, వాణిజ్య పన్నులు,రవాణా శాఖ, మైనింగ్, రిజిస్ట్రేషన్, అటవీ శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖ లకు ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖపై సమీక్షిస్తూ నాటు సారా మరియు నకిలీ మద్యం అమ్మకాలు జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. సమీప కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి మద్యం అక్రమ రవాణా కాకుండా గట్టి నిఘా పెంచాలని వీటి అమ్మకాలు జరగడం వల్ల రాష్ట్ర ఖజానాకు గండి పడడమే కాకుండా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని ఈ అంశంపై ఎలాంటి ఉపేక్ష ఉండ రాదని కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జీఎస్టీ శాఖపై సమీక్షిస్తూ జీఎస్టీ వసూళ్ల పై పెండింగ్లో బకాయిలు, కేసుల వివరాలు అధికారులను అడిగి తెలు సుకున్నారు. ప్రభు త్వ శాఖలు, కాంట్రాక్టర్ల నుండి రావలసిన వసూళ్లకు సంబంధించిన వివరాలను వివిధ శాఖల అధి,కారులు జీఎస్టీ శాఖ అధికారులకు అంద జేయాలని సమ న్వయంతో కలిసి పనిచేసిజీఎస్టీ వసూళ్లను పెంచాలని ఆదేశించారు. పెండింగ్ జీఎస్టీ బకాయాలను సమీ క్షించుకొని వెంటనే వసూలు చేయాలని ఆదేశించారు. పన్ను ఎగవేతను అరికట్టేందుకు ప్రత్యేక ఇన్ఫోసిమెంట్ డ్రైవ్ నిర్వహించి, ఫేక్ బిల్లులు బోగస్ సంస్థలపై కఠిన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. రవాణా శాఖ పై సమీక్షిస్తూ... జిల్లాల్లో ఉన్న మోటార్ వెహికల్ షోరూమ్లలో వాహనాల ధరల పట్టిక లో ఇన్వాయిస్ ధరను వినియోగదారులకు స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇన్వాయిస్లో చూపిన ధర కంటే ఎక్కువ మొత్తాన్ని ఎవరైనా డీలర్ డిమాండ్ చేసినట్లయితే, వినియో గదారులు వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి అక్రమాలకు సహకరించకుండా చట్ట పరిరక్షణకు తోడ్పడాలని ప్రజలను కోరారు. ప్రజలు వాహనాలు కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలుదారుల నుండి అధికారిక బిల్లుల కన్నా ఎక్కువ వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు తరచుగా షోరూమ్లను పర్యవేక్షించి ప్రజలతో మమేకమై వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి త్రైమాసికానికి పన్నులు కట్టాల్సిన వాణిజ్య వాహనాలపై తనిఖీలు నిర్వహించి, వాటిని గుర్తించి పన్నుల ఎగవేతదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్షిస్తూ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన ప్రతి బిల్లులో జిఎస్టి ఉండేలా చూడాలని ఆదేశించారు. వాణిజ్య పన్నుల శాఖతో సమన్వయం చేసుకొని జీఎస్టీ ని రాష్ట్ర ఖజానాకు అందేలా చూడాలన్నారు. మునిసిపల్ శాఖ , పంచాయతీలపై సమీక్షిస్తూ.... మునిసిపల్ శాఖలో చేసిన పనులకు జిఎస్టి శాఖతో సమన్వయం చేసుకొని జిఎస్టి వసూలు జరిగేలా చర్యలు చేప ట్టాల న్నారు. మునిసిపాలిటీలు , పంచాయతీలు సకాలంలో పన్నులు వసూలు చేయాలని, జిల్లాలోని లేఅవుట్లపై తనిఖీలు నిర్వహించి అనధికారిక లేఔట్ లపై జరి మానాలు విధించాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అధికారులకు ఆదేశించారు. మైనింగ్ శాఖ పై సమీక్షిస్తూ....


జిల్లాలో నిరు పయోగంగా ఉన్న మైనింగ్ లీజులను ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వెంటనే పునరుద్ధరించి మైనింగ్ ప్రారం భించాలని ఆదేశించారు.రిజిస్ట్రేషన్ శాఖపై సమీక్షిస్తూ.. ప్రజలకు రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ పై అవగాహన పెంచి ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి చుక్కల భూములు, 22ఏ లపై ఇచ్చిన ఆదేశాలను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సమయపాలన పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ప్రతినెల దీనిపై సమీక్ష సమావేశం సంబంధిత శాఖలతో జరుగుతుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖల్లో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టు దిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ, రవాణా శాఖ, జీఎస్టీ, డిపిఓ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మైనింగ్, అటవీ శాఖ, మదన పల్లి, పుంగనూరు, బి.కొత్తకోట మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి స్టడీ మెటీరియల్ అందజేసిన ఎస్టియు

**రాయచోటి-సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా పరిధిలోని సంబేపల్లి మండలంలో ఉన్న అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబేపల్లి మండలం ఎస్టియు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్టీయూ అకాడమిక్ కమిటీ రూపొందించిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ను ఈరోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంబేపల్లి నందు మండల తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఎస్టియు సంఘం ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని రానున్నన్న పరీక్షలు వ్రాయబోయే విద్యార్థులకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని దీనిని మండలంలోని ప్రతి విద్యార్థి వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించాలని వారు కోరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలోనే 250 మంది విద్యార్థులకు 20వేల రూపాయలు హెచ్చించి అందజేస్తున్నామని , ఈ మెటీరియల్ నుండే గత సంవత్సర పబ్లిక్ పరీక్షల కు రావడం జరిగింది దీనిని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మరింత ఎక్కువ విద్యార్థులకుఉపయోగపడేటట్టు రాష్ట్రంలోని నిష్ణాతులైన విషయ నిపుణులు చే తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, సీనియర్ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి డివిజనల్ కన్వీనర్ మురళి కుమార్, వెంకటయ్య, ప్రభాకర్ దామోదర్ రెడ్డి, పాపిరెడ్డి వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




# గంగమ్మ జాతరలో భక్తులకు నీరు మజ్జిగ పంపిణీ



**లక్కిరెడ్డిపల్లి – సూర్య వాస్తవం :** ఈనెల 17 18 19 తేదీలలో జరగబోవు అనంతపురం గంగమ్మ జాతరలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా భక్తులకు మజ్జిగ మంచినీరు అందజేస్తామని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లిలో నలంద హైస్కూల్లో ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎంపికైన ప్రసాద్ యాదవ్ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల నుంచి గంగమ్మ జాతరలో భక్తులకు మూడు రోజులు పాటు మానవతా తరపున మజ్జిగ త్రాగునీరు వాలంటీర్లుగా పనిచేస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది కూడా జాతరలో మానవతా తరఫున మజ్జిగ వాటర్ బాటిల్లు భక్తులకు అందజేస్తామన్నారు. అంతేకాకుండా మానవతా తరపున లక్కిరెడ్డిపల్లి మండలంలోని పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశామని నిరుపేద,ఆర్థికంగా వి వెనుకబడిన విద్యార్థులకు పై చదువులకు మానవతా తరపున సహాయపడతామన్నారు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడే వారికి మానవత తరపున మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం కార్యదర్శులు శివశంకర్ రెడ్డి సహదేవ రెడ్డి చైతన్యకుమార్ రెడ్డి రవీంద్ర రమణ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )